

'సుమవల్లి'.. సమస్యలే అన్నీ!

కాం గ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సుమవల్లి టౌన్‌షిప్ మధ్యలోనే ఆగిపోవడంతో.. మొండిగోడలు వెక్కిరిస్తున్నాయి. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కింద 131.3 ఎకరాల్లో చేపట్టిన ఈ టౌన్‌షిప్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు నామమాత్రపు ధరతో ఇళ్లు నిర్మించాలన్నది లక్ష్యం. మొత్తం నాలుగు కేటగిరీల్లో నిర్మిస్తున్న ఈ సముదాయాల్లో 1288 మందికి ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. 700 ఇళ్లను ప్రారంభించారు. ముందుకొచ్చిన 150 మందికి కేటాయించారు. ప్రస్తుతం అక్కడ 85 కుటుంబాలు మాత్రమే ఉంటుండగా.. మిగిలినవి అసంపూర్తిగా ఉన్నాయి. గత వైకాపా పాలనలో అక్కడ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినా.. గుత్తేదారు సగం చేసి ఆపేశారు. విద్యుత్తు స్తంభాలను మధ్యలోనే ఉంచి.. అలాగే రోడ్డు వేయడం వారి ఇష్టారాజ్యానికి అద్దం పట్టింది. ఈ పరిస్థితులను చక్కదిద్దాలని కోరుతున్నారు. – ఈనాడు, నెల్లూరు

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం అక్టోబరు 25, 2024 7



శోభాయాత్ర

నెల్లూరు నగరం వప్పులవీధిలో పునర్నిర్మించిన శ్రీ సౌభాగ్య సరస్వతి అమ్మవారి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవాల నిర్వహణకు గురువారం భక్తులు పెన్నానది నుంచి కలశాలలో జలాలు సేకరించి శోభాయాత్రగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం విగ్రహాలకు అభిషేకాలు చేశారు. సాయంత్రం కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతి మహాస్వామి సమక్షంలో ప్రతిష్ఠ కుంభాభిషేక వేడుకలకు అంకురార్పణ చేశారు. కార్యక్రమ ప్రధానాచార్యులు, కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ ఆస్థాన పండితులు రమేష్‌శర్మ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(సాంస్కృతికం)

దశాబ్దాల కల.. కదలకే కలత!

మూడు నెలలుగా నిలిచిన ముదివర్తి కాజ్‌వే పనులు

తీర ప్రాంత వాసుల దశాబ్దాల కలకు.. నిధుల గండం వెంటాడుతోంది. ముదివర్తిపాలెం సమీపంలో నిర్మిస్తున్న సబ్‌మెర్సిబుల్ కాజ్‌వే నిర్మాణానికి అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. కూటమి ప్రభుత్వం రాక.. ప్రజాప్రతినిధులు భరోసాతో నెల రోజులపాటు నిరంతరాయంగా జరిగిన పనులు.. కారణం ఏదైనా మళ్లీ మూడు నెలలుగా పడకేశాయి. వాటిని కదిలించి.. ప్రజల కల సాకారం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.

ఈనాడు, నెల్లూరు: కలెక్టరేట్, న్యూస్‌టుడే

నెల్లూరు నగరం దిగువన పెన్నానదిపై ఎలాంటి వంతెనలు నిర్మించలేదు. ఫలితంగా తీర ప్రాంత ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, విడవలూరు, కొడవలూరు, అల్లూరు మండలాల ప్రజలు చుట్టూ తిరిగి నగరం మీదుగా వెళ్లాల్సి వస్తోంది. ఈ క్రమంలోనే ముదివర్తిపాలెం- ముదివర్తి మధ్య పెన్నాపై కాజ్‌వే నిర్మించాలని ఎన్నో ఏళ్లుగా కోరుతున్నారు. 2014లో తెదేపా హయాంలో రూ. 97 కోట్లతో ఎట్టకే



చెల్లాచెదురుగా కాజ్‌వే నిర్మాణానికి తెచ్చిన రేకులు

ఇదీ పరిస్థితి!

మొదటి విడత పనులకు పిలిచిన టెండర్లు.. మూడు సార్లు రద్దు కాగా.. అతికష్టం మీద నాలుగోసారి గుత్తేదారుకు అప్పగించారు. ఇప్పటి వరకు రూ. 20 కోట్లతో కాజ్‌వే నిర్మాణ ప్రాంతంలో సముద్రం వెనక్కు రాకుండా 250 ఇనుప షీట్లను.. 36 అడుగుల లోతు, 800 మీటర్ల వెడల్పులో భూమిలోకి పంపించారు. అధికారుల నిర్లక్ష్యం.. బిల్లులు సక్రమంగా చెల్లించకపోవడం.. బదిలీల నేపథ్యంలో గతంలో పనిచేసిన సిబ్బంది మాకెందుకులే అనుకోవడంతో గుత్తేదారు ఎక్కడికక్కడ పనులు నిలిపివేశారు. గత ప్రభుత్వంలో ఇదే గుత్తేదారు చేసిన మిలిటరీ కాలువ పనులకు సంబంధించి రూ. 30 కోట్లు, పూడిక తీతకు సంబంధించి మరో రూ. 5 కోట్లు రావాల్సి ఉంది. దాంతో చేసేందుకు ముందుకు రావడం లేదు.

నిరుపయోగంగా యంత్రం..



లకు అంచనాలు సిద్ధం చేయగా- తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా టెండర్లు పిలవడంతో పాటు రూ. 93 కోట్లకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది. 2021-22లో వచ్చిన వరదల నేపథ్యంలో మొదట అనుకున్నచోట కాకుండా.. కొంత ఎగువన నిర్మించాలని నిర్ణయించారు. అక్కడ నది వెడల్పుగా ఉండటంతో కాజ్‌వేతో పాటు అప్రోచ్ రోడ్ల నిర్మించాల్సి ఉంటుంది. దాంతో ఆ పనులను రెండు భాగాలుగా చేసి.. నిర్మించాలని భావించారు. నిర్మాణ వ్యయం కూడా రూ. 97 కోట్ల నుంచి రూ. 184.85 కోట్లకు చేరింది. ప్రస్తుతం మొదటి దశ పనులు నిలిచిపోయాయి.

బోసిపోయిన ప్రాంతం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. కాజ్‌వే పనులు ఊపందుకున్నాయి. ముదివర్తిపాలెం గ్రామ సమీపంలోని పెన్నా పొర్లుకట్ట వెంట పెద్దఎత్తున యంత్రాలు, ఐరన్ షీట్లు తీసుకొచ్చారు. వందల మంది పనిచేయడంతో.. ఆ ప్రాంతం హడావుడిగా ఉండేది. ఇప్పుడు అక్కడ వేసిన పాకలో కాపలా వాళ్లు మినహా ఎవరూ లేరు. స్థానికులు కాజ్‌వే పూర్తయితే.. మా జీవితాలు బాగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆ దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

● దీనిపై బుచ్చి సబ్‌డివిజన్ డీఈ మధు వివరణ కోరగా.. బిల్లులు విడుదల కాకపోవడంతో పనులు ఆగిపోయాయన్నారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. త్వరలోనే విడుదలవుతాయని, ఈ నెలాఖరుకు గానీ, వచ్చే నెల మొదటి వారంలోగానీ పనులు పునః ప్రారంభమవుతాయన్నారు.



సమీక్షిస్తున్న కలెక్టర్ ఆనంద్

పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో అనుమతులు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను సకాలంలో మంజూరు చేయాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని శంకరన్‌హాలులో గురువారం ఆయన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పీఎంఈజీపీ రుణాల మంజూరు, క్లస్టర్ డెలవప్‌మెంట్ కార్యక్రమం తదితరాలను జీఎం ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఏయే శాఖల పరిధిలో ఎన్ని దరఖాస్తులు? ఎంత కాలం నుంచి అపరిష్కృతంగా ఉన్నాయన్న పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. గోల్డ్, ప్రింటింగ్, రెడీమేడ్ క్లసర్ డెవలప్‌మెంట్ కార్యక్రమంపై దృష్టిసారించాలని, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పీఎంఈజీపీ రుణాలను విరివిగా మంజూరు చేయాలన్నారు. సమావేశంలో జేసీ కార్తీక్, ఏపీఐఐసీ జెడ్ఎం శేఖర్‌రెడ్డి, పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డీఎం శ్రీకాంత్ ప్రదీప్, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, డీటీసీ చందర్, ఏపీఎంఐపీడీ శ్రీనివాసులు, ఆర్డీవో అనూష తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణ మండలిలో స్థానం



వెంకటాచలం, న్యూస్‌టుడే: రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యురాలిగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ ఆచార్య చలంచర్ల విజయ నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 13 మందిని సభ్యులుగా నియమించగా.. వారిలో చలంచర్ల విజయ ఒకరు. మంగళవారం విడుదల చేసిన గజిట్‌లో ఆ మేరకు పేర్కొన్నారు. ఈమె తీర ప్రాంతాల్లో కాలుష్య ప్రభావం- నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై పలు పరిశోధనలు చేశారు. పలు పరిశోధనా పత్రాలు సమర్పించారు. పలువురు విద్యార్థులు ఈమె మార్గ నిర్దేశంలో ఆక్వా పరిశ్రమలు, విద్యుదుత్పత్తి కేంద్రాల కారణంగా వచ్చే కాలుష్యం, వాటి ప్రభావం తదితరాలపై పీహెచ్‌డీ చేశారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ విభాగంలోనూ పరిశోధనా సలహా కమిటీ సభ్యురాలిగా ఉన్నారు. తాజా నియామకం నేపథ్యంలో వీఎస్‌యూ ఉపకులపతి విజయభాస్కర్‌రావు, రిజిస్ట్రార్ సునీతతో పాటు సహచర ఆచార్యులు, సిబ్బంది చలంచర్ల విజయకు అభినందనలు తెలిపారు.

'అల్లూరు నగర పంచాయతీలో నాలుగు సచివాలయాలు, ఇస్కపల్లి, అనంతసాగరం, ఏఎస్‌పేటలో రెండేసి చొప్పున, బోగోలులో మూడు.. ఇలా ఒక్కో పంచాయతీలో రెండు నుంచి నాలుగు వరకు ఉండగా- ఒకటి కంటే మించి 73 వరకు ఉన్నాయి. అదే సమయంలో మరికొన్ని చోట్ల రెండు, మూడు పంచాయతీలకు ఒకే సచివాలయం ఉంటోంది.'

- తాజాగా ఈ పరిస్థితిని చక్కదిద్దాలని, ఉమ్మడిగా కాకుండా పంచాయతీకో సచివాలయం ఉండాలనే డిమాండ్ వినిపిస్తున్న నేపథ్యంలో... ప్రభుత్వం అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకునే పనిలో నిమగ్నమైంది.



కావలి మండలం అన్నగారిపాలెం సచివాలయం

పల్లె పాలనలో మార్పు

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

గ్రామ పాలనలో సచివాలయాలు ప్రత్యేక పాత్ర పోషిస్తుండగా- ఆ వ్యవస్థలో కొన్ని మార్పులు తీసుకురావాలని కూటమి ప్రభుత్వం యోచిస్తోంది. ఇదే సమయంలో రాష్ట్ర సర్పంచుల సంఘం కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కొన్ని మార్పులను తీసుకువెళ్లింది. 2019 అక్టోబరు 2న వైకాపా ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. అప్పట్లో ప్రతి రెండు వేల మంది జనాభాకు ఒకటి చొప్పున ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన 666 సచివాలయాలు ఏర్పాటు చేసి.. అందులో దాదాపు 7,326 మంది సిబ్బందిని నియమించారు.

అదే జరిగితే...

ఉమ్మడి జిల్లా ప్రకారం.. 941 గ్రామ పంచాయతీలు ఉండగా- అప్పట్లో వీటన్నింటినీ కలిపి 666 సచివాలయాలు ఏర్పాటు చేశారు. ప్రతి చోటా.. 11 విభాగాలు ఏర్పాటు చేసి.. సగటున 11 మంది సిబ్బందిని నియమించారు. ఇటీవల కాలంలో వీరిలో సుమారు 500 మంది వరకు వివిధ కారణాలతో ఉద్యోగాలు మానేసినట్లు పంచాయతీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉన్న వ్యవస్థను మార్పులు చేసి.. ఒక పంచాయతీకి ఒక సచివాలయమే ఉండేలా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అదే జరిగితే ఉమ్మడి జిల్లాలో 941 సచివాలయాలు వచ్చే అవకాశం ఉంది. ఉద్యోగుల సంఖ్య పెరగనుంది.

పంచాయతీకి.. ఒక సచివాలయం

సీఎం దృష్టికి తీసుకువెళ్లాం



ఉమ్మడి జిల్లా ప్రకారం 941 పంచాయతీలు ఉండగా.. వాటి ప్రకారం ఒక్కో పంచాయతీకి ఒకటి చొప్పున సచివాలయం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాం. సూచనా ప్రాయంగా అంగీకరించారు. ఆదేశాలు రావాల్సి ఉంది. ప్రతి సచివాలయం సర్పంచి అధీనంలోకి తీసుకురావాలనేది మా ప్రధాన డిమాండ్. – దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి

జిల్లా విద్యాశాఖాధికారిగా బాలాజీరావు



నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారిగా ఆర్. బాలాజీరావు నియమితులయ్యారు. ఈయన పల్లిపాడులోని ప్రభుత్వ డైట్ కళాశాలలో ప్రస్తుతం సీనియర్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న పీవీజే రామారావును కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిగా బదిలీ అయ్యారు. ప్రకాశం జిల్లావాసి అయిన బాలాజీరావు 1995లో లింగసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గణిత ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం 2002లో ఉద్యోగోన్నతిపై పల్లిపాడు ప్రభుత్వ డైట్ కళాశాల అధ్యాపకుడిగా నియమితులయ్యారు. అప్పటి నుంచి సీనియర్ అధ్యాపకులుగా అక్కడే పనిచేస్తున్నారు. తాజాగా ప్రభుత్వం జిల్లా విద్యాశాఖాధికారిగా నియమించింది. శుక్రవారం బాధ్యతలు చేపట్టనున్నారు.

తెల్లబోయే దోపిడీ

లీజు గడువు ముగిసిన గనులే లక్ష్యంగా తవ్వకాలు ● 12 మందిపై కేసు.. నాలుగు వాహనాల స్వాధీనం



గని ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారుల బృందం

ఈనాడు, నెల్లూరు: సైదాపురం, న్యూస్‌టుడే: గత అయిదేళ్లలో తెల్లరాయిని యథేచ్ఛగా దోచేసిన అక్రమార్కులు.. కూటమి ప్రభుత్వంలోనూ తమ పంథా మార్చుకోవడం లేదు. అదను చిక్కినప్పుడల్లా దోచుకోవడమే విధిగా తెగబడుతున్నారు. దానికి కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలు తోడవడంతో. . రోజుకు మూడు లారీలు, ఆరు టిప్పర్ల చందంగా దోపిడీ కొనసాగిస్తున్నారు. క్వార్ట్జ్ నిల్వలు ఎక్కువగా ఉన్న సైదాపురం మండలంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో అక్రమ తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా గురువారం సైదాపురం మండలం రామసాగరం సమీపంలోని లీజు గడువు ముగిసిన ఓ గనిలో రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్త తనిఖీలు చేశారు. స్థానికుల ఫిర్యాదుతో తహసీల్దారు రమాదేవి, ఎస్సై క్రాంతికుమార్ ఖనిజాన్ని వెలికితీసేందుకు సిద్ధంగా ఉన్న ఓ జేసీబీ, లోడింగ్ చేసేందుకు వినియోగించే ప్రొక్లెయిన్, రెండు టిప్పర్లను గుర్తించారు. వాటిని అదుపులోకి తీసుకోవడంతో పాటు ఖనిజాన్ని తరలించేందుకు యత్నించిన వారిని అదుపులోకి తీసుకున్నారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు వైకాపా నాయకుడు అమర్నాథ్‌రెడ్డితో పాటు 12 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.




ఖనిజం వెలికితీసేందుకు సిద్ధంగా ఉన్న వాహనాలు

ఇప్పుడూ.. నెల్లూరుకు చెందిన వ్యక్తే...

తెల్లరాయి అక్రమ రవాణాలో ఈసారి నెల్లూరుకు చెందిన ఓ నాయకుడు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. గతంలో వైకాపాలో ఉండి.. ప్రస్తుతం తెదేపాలో కొనసాగుతున్న సదరు నాయకుడు క్వార్ట్జ్ అక్రమ రవాణా చేయించడంతో పాటు ఇతర ప్రాంతాల పర్మిట్లతో రాష్ట్రం దాటిస్తున్నట్లు సమాచారం. ఆ క్రమంలో గురువారం స్థానికుల ఫిర్యాదుతో అధికారులు తనిఖీలు చేశారు. కాగా, దాడి చేసిన సమయంలో తవ్వకాలు చేస్తున్న ప్రాంతంలో రెండు భారీ యంత్రాలను అధికారులు వదిలేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నెల్లూరుకు చెందిన సదరు నాయకుడు అధికారులతో ఫోన్‌లో మాట్లాడటంతో పాటు పోలీసుస్టేషన్‌కు తన అనుచరులను పంపించి.. వారిపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఆ క్రమంలోనే తెల్లరాయి లోడ్‌తో ఉన్న లారీలను అక్కడే అన్‌లోడ్ చేయించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేసు బలహీనపర్చడంతోపాటు జరిమానా తగ్గించుకునే యత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

డీఆర్వోగా ఉదయభాస్కర్‌రావు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: డీఆర్వోగా జె. ఉదయభాస్కర్‌రావును నియమిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ డీఆర్వోగా పని చేస్తున్న ఎస్. లవన్నను ప్రభుత్వ సెక్రటరియేట్‌లో రిపోర్టు చేసుకోవాలని జీవోలో సూచించింది. తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ చిన్న ఓబులేసు ప్రకాశం జిల్లా డీఆర్వోగా బదిలీ అయ్యారు.



నగరానికి.. కొత్త సిగ్నల్!

రూ.140.30 లక్షలు వెచ్చించనున్న ఎన్ఎంసీ

"గత అయిదేళ్లతో పోల్చితే.. నగరంలో వాహన రద్దీ పెరిగింది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటలు, సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంటోంది. ప్రధానంగా ట్రంకు రోడ్డుతో పాటు పొగతోట, రామలింగాపురం, ఏసీ మార్కెట్, ఆర్టీసీ బస్టాండ్, వీఆర్సీ సెంటర్, ఆత్మకూరు బస్టాండ్, కేవీఆర్ పెట్రోల్ తదితర ప్రాంతాల్లో పరిస్థితి మరీ ఇబ్బందిగా ఉంటోంది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు వెళ్లేందుకూ.. ఇబ్బంది పడాల్సి వస్తోంది"

ఈనాడు, నెల్లూరు: వాహనాల క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ సిగ్నళ్లు కీలకం. నెల్లూరు నగరంలో వీటి ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతూనే ఉంది. కొన్నేళ్లుగా ఇదిగో అదిగో అంటూనే ఉన్నా.. అడుగు మాత్రం ముందుకు పడలేదు. ప్రజలకు, ప్రయాణికులు అవస్థలు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం రాకతో.. ఇప్పుడు కాస్త కదలిక వచ్చింది. నగరపాలక సంస్థ, పోలీసు అధికారులు కొద్దిరోజులుగా చేస్తున్న ప్రయత్నాలు ఓ కొలిక్కి వచ్చాయి. ఇప్పటికే హైదరాబాద్‌కు చెందిన ఓ సంస్థతో అధికారులు ఒప్పందం చేసుకోగా.. మరో మూడు నెలల్లో నగరవాసులకు అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కుదిరిన ఒప్పందం..

నగరంలోని ఏడు ప్రాంతాల్లో తొలి విడతలో ట్రాఫిక్ సిగ్నళ్ల ఏర్పాటుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. అందుకు రూ. 140.30 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే హైదరాబాద్‌కు చెందిన ఎస్‌పీటీ నెట్‌వర్క్స్‌తో ఒప్పందం చేసుకున్నారు. పనులు పూర్తయితే.. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారి సంఖ్య తగ్గుతుందని భావిస్తున్నారు. రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపేవారిపైనా దృష్టిసారించనున్నారు.

వీలైనంత త్వరలో...

నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై దృష్టిసారించాం. ఇప్పటికే దీనిపై నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజతో చర్చించాం. పోలీసు, నగరపాలక సంస్థ అధికారుల సమన్వయంతో.. వీలైనంత త్వరగా సిగ్నళ్ల ఏర్పాటుకు కృషి చేస్తాం. అవి అమల్లోకి వస్తే ఉపశమనం లభిస్తుంది. – జి.కృష్ణకాంత్, ఎస్పీ

నగరపాలికలో అద్దె మాయ



ఆటోలో తరలిస్తున్న సామగ్రి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరపాలికలో అద్దె వాహనం పేరుతో నిధులు వృథా అవుతున్నాయి. అందుకు నిదర్శనమే ఈ చిత్రం... నగరంలో రోడ్డు అంచులు ఆక్రమించి దుకాణాలు పెట్టి కొందరు, బంకులు ఏర్పాటు చేసి మరి కొందరు అద్దెకు ఇచ్చారు. ఇలాంటి వాటిపై కమిషనర్ సూర్యతేజ దృష్టిసారించారు. పది రోజులుగా పట్టణప్రణాళిక విభాగం అధికారులు ఆక్రమణలు తొలగిస్తున్నారు. తొలగించిన బంకులు, బోర్డులు, తోపుడు బండ్లను నగరపాలక సంస్థ కార్యాలయానికి తరలిస్తున్నారు. ఇందుకోసం ఓ అద్దె వాహనాన్ని ఇంజినీరింగ్ విభాగం అధికారులు పట్టణ ప్రణాళిక విభాగానికి కేటాయించారు. ప్రతి నెలా రూ. 84వేల ప్రజాధనం గుత్తేదారుడికి చెల్లిస్తున్నారు. కానీ, ఆ వాహనం ఎక్కడ తిరుగుతుందో కూడా తెలియడం లేదు. గురువారం అధికారులు అద్దె ఆటోల్లో బంకులు, తొలగించిన సామగ్రి తీసుకువెళ్లడమే.. అందుకు నిదర్శనంగా నిలిచింది.



రోడ్డు ఇలా.. రాకపోకలెలా..?

పట్టణంలోని దివివారిపాలెం రోడ్డు అడుగడుగునా గుంతలమయంగా ఉంది. రోడ్డు నిర్మాణం పేరుతో రెండు నెలల క్రితం మట్టి పనులు నిర్వహించారు. అనంతరం నూతన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంతో అధ్వానంగా మారింది. వర్షాలకు గుంతల్లో నీళ్ల నిలబడి చిన్నపాటి కుంటలను తలపిస్తోంది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటానని మున్సిపల్ కమిషనర్ కె.అనూష తెలిపారు. - న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం




సాయిబాబా గుడి సమీపంలో రోడ్డుపై గోతులు.. పద్మావతి సెంటర్‌లో..

ఒకవైపు శాశ్వతం.. మరోవైపు నిర్లక్ష్యం

నెల్లూరులోని పొదలకూరు రోడ్డులో ఎక్కడ చూసినా గుంతలే దర్శనమిస్తున్నాయి. గత ప్రభుత్వం రహదారికి ఒక వైపు పనులు చేయించి.. మరోవైపు విస్మరించింది. బాగు చేయని రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. వర్షాలకు వాటిలో నీరు నిలిచి పెద్దవవుతున్నాయి. వీటివల్ల పలు ప్రమాదాలు జరిగాయి. కూటమి ప్రభుత్వం దృష్టిసారించి శాశ్వత మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. - ఈనాడు, నెల్లూరు

మొలకెత్తని ధాన్యం.. అన్నదాతల దైన్యం

కొడవలూరు, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా వ్యవసాయమే వారికి జీవనాధారం.. అందులోనూ అపార అనుభవం.. అలాంటి వారు ప్రస్తుత సీజన్‌లో నైరాశ్యంలో పడ్డారు. ప్రభుత్వం ద్వారా సరఫరా చేసిన విత్తనాలు 30 శాతానికి మించి మొలకలు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొడవలూరు మండలం తలమంచికి చెందిన పిట్టు సూర్యనారాయణ యాదవ్, మరో రైతు కలిసి 13 బ్యాగుల(275 కిలోల) ధాన్యం మూడు రోజుల కిందట నీటిలో వేశారు. సాధారణంగా రెండు రోజులకు అవన్నీ మొలక రావాలి. కానీ, ఇక్కడ 30శాతమే మొలక వచ్చిందని చెబుతున్నారు. దీనిపై మండల వ్యవసాయశాఖ అధికారిణి సీహెచ్ఎస్ లక్ష్మి మాట్లాడుతూ.. మొలకెత్తని ధాన్యం పరిశీలించామని, సూచించిన విధంగా నీటిలో తడపకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు.



మొలకెత్తని ధాన్యం చూపిస్తున్న రైతులు

సాహివాల్ జాతి దూడ జననం

చింతలదేవిలో ఫలించిన ప్రయోగం

కొండాపురం, న్యూస్‌టుడే: చింతలదేవిలోని జాతీయ కామదేను పునరుత్పత్తి కేంద్రంలో అభివృద్ధి చేసిన పిండాన్ని ఆవు గర్భంలో ప్రవేశపెట్టగా.. మగ దూడ జన్మించిందని జేడీ వెంకటేశ్వర్లు, మిత్రపశుగణాభివృద్ధి క్షేత్రం డీడీ పెద్దస్వామి గురువారం తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి మేలిరకం పశుజాతికి చెందిన సాహివాల్ బుల్ సెమన్(వీర్యాన్ని) తీసుకోవడం ద్వారా.. సాహివాల్ ఆవు పిండంతో ఐవీ ల్యాబ్‌లో ఫలదీకరణం చేశారు. అభివృద్ధి చెందిన ఈ పిండాన్ని మిత్రపశుగణాభివృద్ధి క్షేత్రంలోని ఒంగోలుజాతి ఆవు గర్భంలో ప్రవేశపెట్టారు. తొమ్మిది నెలల తరువాత సాహివాల్ మగ దూడ జన్మించిందని వివరించారు. కామధేను, మిత్రపశుగణాభివృద్ధి కేంద్రంలో ఇదే మొదటి దూడ అని తెలిపారు. పాడిరైతుల ఆవుల్లో కూడా ఉచితంగా మేలిరకమైన పిండాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు.



ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: డీఎస్సీ పరీక్ష రాసే అభ్యర్థులు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని ఐటీడీఏ (యానాదులు) ప్రాజెక్టు అధికారిణి పరిమళ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 25 వరకు గడువు ఉందని ఎస్టీ అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు వెంకటాచలంలోని వైటీసీ కేంద్రం మేనేజర్ ఎం.బాలాజీ 81878 99877 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.




ఉప రవాణా కార్యాలయం

పరివాహన్‌తో పరేషాన్

రెండేళ్లుగా వాహనదారులకు ఇక్కట్లే

వాహనం కొనాలన్నా.. దాన్ని నడపాలన్నా.. రవాణా సేవలు పొందాల్సిందే. ఇటువంటి సేవలకు రెండు సంవత్సరాల నుంచి తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రస్తుతం రవాణాశాఖ ద్వారా జరుగుతున్న సేవలకు సంబంధించి ఉపయోగిస్తున్న పరివాహన్ ఇందుకు కారణంగా ఉంది. నూతన విధానంలో సాఫ్ట్‌వేర్‌ను పూర్తి స్థాయిలో అప్‌గ్రేడ్ చేయకపోవడంతోనే సమస్యలు తలెత్తుతున్నాయి. - న్యూస్‌టుడే, నెల్లూరు (రవాణా)



కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పరివాహన్ సేవలను రెండేళ్ల క్రితం ప్రారంభించింది. వీటిని ప్రారంభించకముందు ఆయా రాష్ట్రాల రవాణా శాఖలు ఏర్పాటు చేసిన అన్ని రకాల ఆన్‌లైన్ సేవలు త్వరితగతిన జరుగుతుండేవి. కేంద్రం అన్ని రాష్ట్రాలలో ఒకే విధమైన రవాణా సేవలు ఉండాలన్న సదుద్దేశంతో పరివాహన్‌ను తీసుకొచ్చింది. దీనివల్ల సేవలు కఠినతరం అయ్యాయని వాహనదారులు వాపోతున్నారు. ఇందుకు సంబంధించి సాఫ్ట్‌వేర్ పూర్తి స్థాయిలో రూపొందించకముందే ఉపయోగంలోకి తీసుకువచ్చారని తెలిపారు. ముఖ్యంగా ఎన్వోసీ మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోంది. వీటి కోసం వచ్చే వారు రోజుల తరబడి రవాణా కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఒక వాహనాన్ని వేరొకరు కొనుగోలు చేసినప్పుడు ఆ వ్యక్తి వివరాలు పరివాహన్‌లో కనిపించడం లేదు. ఆ క్రమంలో పన్నుల వివరాలు అప్‌డేట్ కావడంలేదు. ఈ కారణంగా వాహనాల తనిఖీ సమయంలో వివరాలు కనిపించక అధికారులు జరిమానా విధిస్తున్నారు. జరిమానా చెల్లించాల్సిన బాధ్యుడు దగ్గరలోని రవాణా కార్యాలయానికి వెళ్లి వివరాలు కోరితే సర్వర్ పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వడంలేదు.

డ్రైవింగ్ లైసెన్సుల మంజూరులోనూ..

డ్రైవింగ్ లైసెన్సుల మంజూరులోనూ ఇదే పరిస్థితి నెలకొంది. రాష్ట్ర స్థాయిలో సర్వర్ ఉంటే సమస్య వెంటనే పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. పరివాహన్ కేంద్ర స్థాయిలో ఉండడంతో రెండు మూడు రాష్ట్రాలకు కలిపి ఒక కేంద్ర సర్వర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో ఆయా రాష్ట్రాల అధికారుల మధ్య సమన్వయం అంతంత మాత్రంగానే ఉంది. సమస్య తలెత్తితే ఇతర రాష్ట్రాల అధికారులు స్పందించి పరివాహన్ ద్వారా వస్తున్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.



ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాం

పరివాహన్ సాఫ్ట్‌వేర్ ద్వారా సమస్యలు వస్తున్నమాట వాస్తవమే. ఈ సాఫ్ట్‌వేర్‌ను ఆయా రాష్ట్రాల వారి వివరాలను పూర్తి స్థాయిలో డేటా మైగ్రేషన్ చేయకపోవడంతోనే సమస్యలు తలెత్తుతున్నాయి. ఒక రాష్ట్రానికి చెందిన వాహనం ఇతర రాష్ట్రాలలో రాకపోకలు సాగించే సమయంలో వాహనదారులు పన్నులకు సంబంధించి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాం. త్వరలో పరిష్కారం లభిస్తుంది.

- బి.చందర్, జిల్లా ఉప రవాణా కమిషనర్



రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు మండలంలోని పల్లిపాడు విద్యార్థులు శ్రావ్య, శిరీష ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మయ్య తెలిపారు. నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడామైదానంలో అండర్-14 బాలికల వాలీబాల్ పోటీలు జరిగాయి. ఎంపికైన క్రీడాకారులు విజయనగరం జిల్లాలో నవంబరు 9 నుంచి 11 వరకు జరిగే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.



స్థానికులకు సర్ది చెబుతున్న పోలీసులు అధికారులు

మద్యం దుకాణం ఏర్పాటుపై గొడవ

నెల్లూరు(నేర విభాగం) : నగరంలోని జగదీష్ నగర్‌లో మద్యం దుకాణం ఏర్పాటు విషయమై గురువారం గొడవ జరిగింది. స్థానికంగా దుకాణం వద్దని స్థానికులు ఆందోళన నిర్వహించగా, లాటరీ ద్వారా చేజిక్కించుకున్న వ్యాపారి నిబంధనల ప్రకారమే ఏర్పాటు చేస్తామని వాగ్వాదానికి దిగారు. దీంతో పెద్ద ఎత్తున అక్కడ జన సమీకరణ జరిగింది. సమాచారం అందుకున్న నగర డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ అధికారులు అక్కడకు చేరుకుని స్థానికులతో మాట్లాడారు. కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. శనివారం నిర్ణయం తీసుకుంటామని అధికారులు చెప్పడంతో ప్రజలు వెనుదిరిగారు.

డిగ్రీ పరీక్షల్లో అయిదుగురి డిబార్

వెంకటాచలం : వీఎస్‌యూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షలకు గురువారం 7757 మంది విద్యార్థులకు 7241 మంది హాజరయ్యారు. పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతూ వివిధ కళాశాలల్లో పట్టుబడిన అయిదుగురు విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల నిర్వహణాధికారి మధుమతి తెలిపారు.

ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు పెంచండి

కోవూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు పెంచాలని డ్వామా పీడీ గంగాభవాని మండలాధికారులను, క్షేత్రసహాయకులను ఆదేశించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన క్షేత్ర సహాయకులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కొత్తగా గృహాలు నిర్మించుకున్న వారి ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ప్రతి క్షేత్ర సహాయకుడికి ఇచ్చిన లక్ష్యాల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డ్వామా పీడీ గంగాభవాని

బిట్రగుంట : ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకం పనులు పక్కాగా అమలు చేస్తామని జిల్లా డ్వామా పీడీ గంగాభవాని పేర్కొన్నారు. గురువారం బోగోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ అవినీతి రహితంగా.. పనులు జరగాలన్నారు. సోషల్ ఆడిట్ ప్రక్రియలో కూడా ఎలాంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో పల్లె పండుగలో భాగంగా 700 పంచాయతీల్లో రూ.80కోట్ల వ్యయంతో 2013 రోడ్లు, డ్రైన్లు, క్యాటిల్ షెడ్‌లు వంటి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం 2వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు వేసేందుకు ఆదేశాలు ఇచ్చిందన్నారు. సమావేశంలో ఏపీడీ మృదుల, ఏపీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర:	రూ. 7,527
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 60,216
వెండి గ్రాము :	రూ. 103.90

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	126
రిటైల్	148
లేయర్	115
బ్రాయిలర్స్	215
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	244
లేయర్ మాంసం	195
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	132
లేయర్	110
బ్రాయిలర్స్	236
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	262
లేయర్ మాంసం	187

కనుపూరు కాలువకు సాగునీరందేలా చర్యలు

సంగం, న్యూస్‌టుడే: సంగం ఆనకట్ట నుంచి కనుపూరు కాలువకు సాగునీరు సజావుగా సాగేలా జలవనరుల శాఖ అధికారులు గురువారం పరిశీలించారు. పెన్నానది నుంచి కాలువ ప్రధాన రెగ్యులేటరు వరకు అభివృద్ధి చేసి కాంక్రీట్ లైనింగు చేయాలని, ముందు భాగంలో సాగునీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న కట్టడం దిగువన సైఫన్ నిర్మించి, దాని ద్వారా తరలిస్తే సరఫరా మెరుగవుతుందని అంచనా వేశారు. 1960లో నిర్మించిన కనుపూరు కాలువ ప్రధాన రెగ్యులేటరు ముందు భాగంలోని మూడు మండలాలకు కీలకమైన వంతెన స్థానంలో రెండు వరుసల నిర్మాణం చేయాలని, నెల్లూరు చెరువు కాలువ వంతెనకు సంబంధం లేకుండా సంగం- పొదలకూరు రహదారి నుంచి అనుసంధానిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ పనుల సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఆమోదించేందుకు ఆకృతుల విభాగం నుంచి అధికారులు త్వరలో రానున్నారని ఈఈ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఏఈలు వినయ్ కుమార్, బాలసుబ్రహ్మణ్యం, సుధీర్ తదితరులు హాజరయ్యారు.



కాలువ ప్రధాన రెగ్యులేటరు పరిశీలిస్తున్న అధికారులు

కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు కృషి

వెంకటాచలం, న్యూస్‌టుడే: ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అదాని కృష్ణపట్నం పోర్టు కృషి చేస్తోందని సీఈవో జగదీశ్ పటేల్ తెలిపారు. గురువారం పోర్టులో వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సీఈవో మాట్లాడుతూ... ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య శిబిరాల కారణంగా ఆరోగ్య సమస్యలు తెలుసుకుని అవసరమైన చికిత్సలు చేయించుకోవచ్చన్నారు.



కార్మికులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

కల చెదిరి.. కన్నీరు మిగిలి

రోడ్డు ప్రమాదంలో ఇంజినీరింగ్ విద్యార్థి దుర్మరణం



బిట్రగుంట, చేజర్ల, న్యూస్‌టుడే: ఇద్దరు బిడ్డలను రెండు కళ్లుగా చూసుకుంటూ కాయకష్టం చేసి ఉన్నత చదువులు చదివిస్తున్న ఆ దంపతులను చూసి విధికి కన్నుకుట్టిందేమో రోడ్డు ప్రమాద రూపంలో వారికి తీరని విషాదాన్ని మిగిల్చింది. వివరాల మేరకు కలువాయి మండలం వెదనపర్తికి చెందిన ధనియాల వీరరాఘవయ్య చిన్న రైతు. పేదరికం కారణంగా తాను పెద్ద చదువులు చదవలేక పోయినా పిల్లలతో తన కల నెరవేర్చుకోవాలని ఆశించారు. ఇద్దరిని ఇంజినీరింగ్‌లో చేర్పించారు. పెద్ద కుమారుడు **విజయ్ కుమార్** (22) బోగోలు మండలంలోని ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్నారు. చిన్న కుమారుడు తిరుపతిలో మూడో సంవత్సరం చదువుతున్నారు. మరో ఆరు నెలలో.. విజయ్ చదువు పూర్తయ్యేది. ఈ క్రమంలో విజయ్ తన స్నేహితుడు బొంతా వినయ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై గౌరవరంలో ఉన్న అద్దె గృహం నుంచి కడనూతలలోని కళాశాల వైపునకు వస్తుండగా వాహనం అదుపుతప్పి తీవ్రగాయాలపాలయ్యారు. ఈ ఘటనలో విజయ్ అక్కడికక్కడే మృతిచెందారు. గాయపడ్డ వినయ్‌ను 108 వాహనంలో కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందొచ్చిన బిడ్డ అకాలమరణాన్ని జీర్ణించుకోలేక వీరరాఘవయ్య కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కావలి ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బిట్రగుంట ఎస్సై బొజ్యానాయక్ తెలిపారు.

ఆటో మెకానిక్ దారుణ హత్య

రద్దీ ప్రాంతంలోనే దుర్ఘటన

నిందితుడు వైకాపా కార్యకర్త

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: అందరూ చూస్తుండగానే.. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో వ్యక్తిని అతి దారుణంగా హత్య చేశాడు. పోలీసుల కథనం మేరకు.. ఇందిరమ్మ కాలనీకి చెందిన షేక్ ముక్తియార్ (41) అలియాస్ మోటు 2014లో జరిగిన హత్య కేసులో నిందితుడిగా ఉన్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆటో డ్రైవరుగా పనిచేస్తున్న ఈయన కొన్ని నెలల నుంచి అయ్యప్పగుడి ఎదురుగా గల బాబు ఆటో వర్క్స్‌లో మెకానిక్‌గా చేరాడు. పనులు లేకపోవడంతో యజమాని తొలగించాడు. దాంతో ముక్తియార్ మద్యానికి బానిసయ్యాడు. రోజూ మద్యం తాగొచ్చి తనను దుకాణంలో చేర్చుకోవాలని, లేదా ఫైనాన్స్‌లో ఆటో ఇప్పించాలని డిమాండ్ చేసేవాడు. గురువారం సాయంత్రం తనను పనిలో తీసుకోవాలని పట్టుబట్టగా ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆగ్రహం వ్యక్తం చేసిన బాబు షెడ్డులో ఉన్న మొద్దు కత్తితో ముక్తియార్ తలపై మోదాడు. బలంగా కొట్టడంతో తల పగిలింది. నిందితుడు పరారయ్యాడు. వేదాయపాలెం ఇన్‌స్పెక్టర్ ఆర్ఎస్ కిషోర్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.



షేక్ ముక్తియార్ (పాతచిత్రం)

- హత్య చేసిన పఠాన్ బాబు వైకాపాలో తిరిగేవాడని తెలిసింది. నెల్లూరుగ్రామీణ నియోజకవర్గం అంబాపురంలో నివాసం ఉంటున్న ఇతను స్థానికంగా వైకాపా కార్యకర్తగా పనిచేశాడని సమాచారం.

నిఘా వైఫల్యం

నగరంలో పెరుగుతున్న ఘోరాలు

ఈ నెల 15న మద్రాసు బస్టాండు వద్ద ఏసీ కూరగాయల మార్కెట్ సమీపంలో రౌడీ షీటరు అశోక్‌ను రాము, సందీప్ హతమార్చారు. ముగ్గురూ పాత నేరస్థులే. తాజాగా అయ్యప్పగుడి వద్ద ఆటో మెకానిక్ ముక్తియార్‌ను దుకాణం యజమానే దారుణంగా హతమార్చాడు.

పది రోజుల్లో ఇద్దరు హత్యకు గురయ్యారు. ఈ రెండు ఘటనలతో నెల్లూరు నగరం ఉలిక్కిపడింది. రెండూ జన సంచారం ఉండే ప్రాంతాల్లో జరగడం ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి రెండు రోజుల క్రితం చిన్నబజారు పోలీసు స్టేషన్‌లో నగరంలోని ఆరు పోలీసుస్టేషన్ల పరిధిలో షీట్లు ఉన్న వారందరినీ పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.

కౌన్సెలింగ్ ఇచ్చిన రెండు రోజుల్లోనే హత్య జరగడం గమనార్హం.

న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

ప్రశాంతంగా ఉండే జిల్లా పాత కక్షలతో కొట్టుమిట్టాడుతోంది. జిల్లా వ్యాప్తంగా నిత్యం ఏదోఒక ప్రాంతంలో నేరాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ సమస్య నెల్లూరు నగరంలో ఎక్కువగా ఉంది. స్టేషన్ల వారీగా ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నా.. నేరాలు జరుగుతూనే ఉన్నాయి. నేరాలు చేసిన వారే నేరాలకు పాల్పడుతున్నారు. జైలుకెళ్లి శిక్ష అనుభవించి పాత కక్షల పేరుతో హత్యలు, హత్యాయత్నాలకు పాల్పడుతున్నారు. నిఘా లోపమే కారణమనే ఆరోపణలు ఉన్నాయి. లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు స్పెషల్ బ్రాంచి, ఇంటెలిజెన్స్, క్రైమ్ బ్రాంచి విభాగాలు కూడా నేరాలపై పనిచేయాలి. అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి. పాత నేరస్థుల జాబితా ప్రకారం వారేమి చేస్తున్నారు? ఎవరితో కలుస్తున్నారు? ఇలా.. వారు వేసే ప్రతి అడుగు పోలీసులకు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం అలాంటిదేమి జరగడం లేదనడానికి నగరంలో జరిగిన రెండు హత్యలు తార్కాణం. ఇకనైనా పోలీసు అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

సం॥	హత్యలు	హత్యాయత్నాలు
2021	60	105
2022	52	167
2023	48	194

రోడ్డు దాటుతూ.. అనంతలోకాలకు

మనుబోలు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనంపై రోడ్డు దాటుతుండగా లారీ రూపంలో మృత్యువు కబళించిన ఘటన యాచవరం రోడ్డు వద్ద జాతీయ రహదారిపై గురువారం చోటు చేసుకొంది. పోలీసుల వివరాల మేరకు... మనుబోలు పంచాయతీ యాచవరం గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త **కుడుముల మల్లికార్జున్** (55) కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. మనుబోలుకు వెళ్లేందుకు ద్విచక్రవాహనంపై వెళుతూ రోడ్డు దాటుతుండగా నెల్లూరు వైపు నుంచి చెన్నై వెళుతున్న మినీ లారీ ఢీకొంది. ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న భార్య అమరావతి, కుమారుడు గణేశ్ బోరున విలపించడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎస్సై రాకేశ్ ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి శవ పరీక్షల నిమిత్తం గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కొన్ని నెలల క్రితం అమరావతి అక్క కుమారుడు ఇక్కడే ప్రమాదంలో మృతిచెందడంతో వారి రోదనలు మిన్నంటాయి.



రోదిస్తున్న మల్లికార్జున్ భార్య అమరావతి

వాహన సైరన్ల తొలగింపు

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ ఎమ్మెల్యే, మరో మాజీ ఎమ్మెల్యేలకు సంబంధించిన వాహనాలకు సైరన్లను గురువారం జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి పేరుతో స్టిక్కర్ ఉన్న వాహనం జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వద్ద ప్రయాణిస్తున్న క్రమంలో అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్సై గోపి వాహనాన్ని ఆపి సైరన్‌ను తొలగించారు. జూబ్లీహిల్స్‌లోని మరో ప్రాంతంలో కందుకూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి వాహనాన్ని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్సై నర్సింహ నిలువరించి సైరన్‌ను తొలగించారు. జూబ్లీహిల్స్‌లో నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 22 వాహనాలకు సైరన్లను తొలగించామని, వాహనదారులకు రూ.1000 చొప్పున చలానా విధించినట్లు ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ఆమె కన్నీరు పట్టని పోలీసులు

ఆమె పేరు హర్షవర్ధిని. ఊరు నెల్లూరు జిల్లా కందుకూరు మండలం మాచవరం. కొద్దికాలం క్రితం జరుగుమల్లి మండలం కామేపల్లికి చెందిన నవీన్ అనే వ్యక్తితో వివాహమైంది. అప్పటి నుంచి గృహిణిగా ఉంటూ భర్త, ఇద్దరు పిల్లలతో కలిసి సంతోషంగా జీవిస్తోంది. సాఫీగా సాగుతున్న వారి సంసారంలో వివాహేతర సంబంధం ఒక్కసారిగా చిచ్చు రేపింది. అప్పటి వరకు భార్య, పిల్లలే లోకంగా ఉన్న భర్త మరో మహిళ మాయలో పడి కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడు. అదేమని అడిగితే వేధిస్తూ.. చిత్రహింసలకు గురిచేస్తున్నాడు. విసిగివేసారిన బాధితురాలు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ మెట్లెక్కింది. విచారించాల్సిన పోలీసులు ఆ విషయాన్ని విస్మరించారు. ఫిర్యాదునూ తీసుకోలేదు. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఇద్దరు పిల్లలతో కలిసి హర్షవర్ధిని గురువారం జిల్లా కేంద్రం ఒంగోలు వచ్చింది. కలెక్టరేట్ ఎదుట ప్రధాన రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టింది. తనకు న్యాయం చేయాలని కోరుతున్నా పోలీసు స్టేషన్‌కు వెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని కన్నీటి పర్యంతమైంది. అప్పటికి కానీ పోలీసులు స్పందించలేదు. యువతి ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు కలెక్టరేట్ వద్దకు వచ్చారు. బాధితురాలితో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు. - న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

కావలి

• కావలి • ఉదయగిరి • కందుకూరు

సభ్యత్వ నమోదుపై అవగాహన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి, న్యూస్‌టుడే: ఓటర్ల సంఖ్యలో కనీసం సగం మంది తెదేపా సభ్యులై ఉండాలని కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి అన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభంకానున్న పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియపై పట్టణంలో అవగాహన సదస్సు బుధ వారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.100తోనే రెండు సంవత్సరాలకాలం వరకు వర్తించే సాధారణ సభ్యత్వం స్వీక రించవచ్చన్నారు. జీవితకాల సభ్యత్వం కోసం రూ.లక్ష చెల్లించాల్సి ఉంటుందన్నారు. నాయకులు మొగిలి కల్లయ్య, అలేఖ్య, శ్రీదేవి, చంద్రశేఖర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సేవలు మరువలేనివి

కావలి, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సేవలు మరువలేనివని కావలి డీఎస్పీ పి.శ్రీధర్ అన్నారు. గురు వారం కావలి డీఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మంది రక్తదానం చేశారు. కావలి ఒకటో, రెండో, గ్రామీణ స్టేషన్, సర్కిల్ సీఐలు ఫిరోజ్, కొండవీటి శ్రీనివాస్, జి. రాజేశ్వరరావు, బి.పాపారావు తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న పోలీసులు

విద్యార్థులు.. క్రీడల్లో ప్రతిభావంతులు

న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

బాల్యంలోనే లక్ష్యాలు నిర్దేశించు కుని తమ కలలను సాకారం చేసు కునేందుకు అడుగులు వేస్తున్నారు పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర నూతన పాఠశాల విద్యార్థులు. అందు బాటులో ఉన్న అరకొర వసతులను సద్వినియోగం చేసుకుని ఒక్కో మెట్టు ఎక్కుతూ అందరి ప్రశం సలు అందుకుంటున్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నిర్వహించిన జిల్లా స్థాయి హాకీ, చెస్, బాస్కెట్ బాల్ తదితర క్రీడా పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. నవంబరులో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సన్నద్ధం అవుతున్నారు.

జాతీయ జట్టుకు ఎంపికవుతా : షేక్‌సుల్తాన్‌బాషా



పట్టణానికి చెందిన షేక్ మొబిన్, అర్షినల కుమారుడు సుల్తాన్ బాషా, ఎనిమిదో తరగతి చదువుతున్నారు. తల్లిదం డ్రులు టైలరింగ్ వృత్తి. సుల్తాన్‌బాషాకు చిన్నప్పటి నుంచే హాకీ క్రీడ పట్ల ఆసక్తి. ఇటీవల జరిగిన ఎంపికల్లో పాల్గొని అండర్-14 జిల్లా హాకీ జట్టుకు ఎంపిక య్యారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు నుంచి ప్రాతినిధ్యం వహించనున్నారు. హాకీలో ఉత్తమ ప్రతిభ చూపి జాతీయ జట్టుకు ఎంపికవ్వడమే తన లక్ష్యమని చెబుతున్నారు.

ఆచార్యుడినవుతా : కె.నిర్మల్‌జస్టిన్



పట్టణానికి చెందిన కొల్లి శామ్యూల్‌రాజు, పరిమళ దంపతుల కుమారుడు నిర్మల్‌జస్టిన్. ఏడో తరగతి చదువుతు న్నారు. తండ్రి ఓ స్వచ్ఛంద సంస్థలో ఉద్యోగి. తల్లి గృహిణి. చిన్నప్పటి నుంచి చెస్ సాధన చేసి నైపుణ్యం సాధించారు. ఈనెల 22వ తేదీన జరిగిన జిల్లా స్థాయి చెస్ పోటీల్లో పాల్గొని ప్రథమస్థానం సాధించారు. అండర్-14 రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. హిందీ ప్రొఫెసర్ కావాలన్నది తన లక్ష్యమంటున్నారు.

సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడతా : జి.విష్ణు



పట్టణంలోని కోటకట్టవీధిలో నివాసం ఉంటున్న బి.దయానంద్, సువర్ణల కుమారుడు విష్ణు. ఏడో తరగతి చదువుతున్నారు. తల్లిదం డ్రులు రాజస్థాన్ నుంచి వలస వచ్చారు. పానీ పూరి బండి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. విష్ణు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ప్రశం సలు అందుకుంటున్నారు. బాస్కెట్‌బాల్ అండర్-17 జిల్లా జట్టుకు ఎంపిక య్యారు. భవిష్యత్తులో రాణి స్తూనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అవ్వాలన్నదే తన ధ్యేయ మంటున్నారు.

పతకం సాధిస్తా : సీహెచ్.చందుతేజ



జరుగుమల్లి మండలం పచ్చవ గ్రామానికి చెందిన చింత గుంట్ల మహేష్, సునీత ల కుమారుడు చందుతేజ. ఏడో తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులు బేల్దారి కూలీలు. బాస్కెట్‌బాల్ అండర్-14కు ఎంపికయ్యారు. గతేడాది రాష్ట్ర పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపారు. ప్రస్తుతం రెండోసారి పాల్గొనబోతున్నారు. ఈసారి పతకం సాధించాలని దీమా వ్యక్తం చేస్తున్నారు.

స్థానికులకు ఇబ్బందులు రానివ్వం



ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు సమస్యలు తెలుపుతున్న స్థానికులు

కలిగిరి, దుత్తలూరు, వింజమూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి నిర్మా ణంలో వీలైనంత వరకు కలిగిరి పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వ కుండా చూస్తామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హామీ ఇచ్చారు. జాతీయ రహ దారి నిర్మాణంలో భాగంగా కలిగిరిలో నిలిచిన భూసేకరణ పనులను గురు వారం ఆయన పరిశీలించారు. ప్రధాన రోడ్డుకు రెండు వైపులా దుకాణాలు, గృహాలు విస్తరణలో పోతాయని పలువురు ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆయన మాట్లా డుతూ.. బైపాస్ ఏర్పాటుకు కృషి చేస్తామ న్నారు. నాయకులు క్రిష్టారెడ్డి, రామారావ్, తాతయ్య తదితరులు పాల్గొన్నారు. దుత్తలూ రులో జరుగుతున్న రహదారి పనులతోపాటు ..ఓవర్ వంతెన పనులను పరిశీలించారు. అనం తరం ఆయన వింజమూరులో పర్యటించారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వారికి మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం ఇప్పా లని కోరుతూ.. కొందరు అర్జీలు అందజేశారు.

భాజపాతోనే దేశాభివృద్ధి

కావలి, న్యూస్‌టుడే: భాజపా ప్రభుత్వం తోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ నాయకుడు కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ మండలి సభ్యుడు అమరా సుబ్బారావు అన్నారు. పట్ట ణంలో భాజపా సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని గురువారం ప్రారంభించారు. మొదట ఆయన సభ్యత్వాన్ని స్వీకరించారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వాలను స్వీకరించాలన్నారు. పార్టీ నియోజకవర్గ బాధ్యుడు సీవీసీ సత్యం, పట్టణ కమిటీ అధ్యక్షులు కట్టుబోయిన బ్రహ్మ నందం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాలువ నిండా పిచ్చిమొక్కలే

పట్టణంలోని తానికొండవారి కొష్టాలు ప్రాంతంలో ఇళ్లలో నుంచి వచ్చే మురుగునీటితో పాటు వరదనీటి కాలువ నిండా పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగాయి. నీటి ప్రవాహ లకు అడ్డంకిగా మారడంతో నీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తోంది. పాములు తిరుగుతున్నాయని స్థానికులు ఆవే దన వ్యక్తంచేస్తున్నారు. పిచ్చిమొక్కలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు తెలి పారు. **- న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**



ఇది సిమెంట్ రోడ్డే



చంద్రపడియ తొగట పాలెంలో సిమెంటు రోడ్డు పరిస్థితి దారు ణంగా తయారైంది. వింజమూరు-ఆత్మకూ రురోడ్డును ఆనుకుని ఉన్న రోడ్డు దిగువన ఉండడం మురుగుకా లువలు లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. రోడ్డు పై కాలుమోపే అవకాశం లేదని ఆ ప్రాంత వాసులు వాపో తున్నారు. ఈ విష యమై ఎంపీడీవో శ్రీని వాసులురెడ్డి మాట్లాడుతూ పరిశీలించి సమస్య పరిష్కరి స్తామన్నారు. **- న్యూస్‌టుడే, వింజమూరు**

మురుగు తొలగింపు



సీతారామపురం బస్టాండ్‌కూడలికి సమీపంలోని వంతెన వద్ద మురుగును జేసీబీ సాయంతో గురువారం తొలగిం చారు. అక్కడ మురుగు నిలిచి దోమ లకు ఆవాసంగా మారడంతో 'వంతెన ప్రాంతం దుర్గంధ భరితం' శీర్షికన ఈనాడులో బుధవారం వార్త ప్రచురిత మైంది. సర్పంచి భాగ్యకుమారి, పంచా యతీ కార్యదర్శి రామనాథ్‌రెడ్డి స్పందించారు. వ్యర్థాలను జేసీబీతో తొలగించారు.

స్పందనకు వందనం

లీకేజీని అరికట్టారు

బోగోలులోని మండల పరిషత్తు పాఠశాలకు పడమర తాగునీటి పథకం పైపులైను లీకేజీని అధికారులు అడ్డుకట్ట వేశారు. గురువారం పంచాయతీ కార్యదర్శి జహీర్ పర్యవేక్ష ణలో పనులు జరిగాయి. ఈ నెల 9వ తేదీ ఈనాడు దినపత్రికలో 'పైపులైను లీక్..రోడ్డంతా మడుగు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా కలెక్టర్ పంచాయతీకి ఆదేశాలి చ్చారు. నాలుగు రోజులుగా చేపట్టిన పనులు గురు వారంతో పూర్తి అయ్యాయి. **- న్యూస్‌టుడే, సీతారామపురం, బిట్రగుంట**

రాష్ట్రస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థినుల ఎంపిక

మొగళ్లూరు కేజీబీవీ బాలికలు రాష్ట్ర స్థాయి ఖోఖో జట్టుకు ఎంపి కైనట్లు ప్రత్యేకాధికారిణి అమృత వర్షిణి గురువారం తెలిపారు. 17 సంవత్సరాలలోపు విభాగంలో జె.మనస్విత్, ఎ.లక్ష్మి ప్రసన్న, ఎస్.స్నేహ తిరుమల ఎంపికకాగా, పి.వాసవి, అండర్-14 విభాగంలో జె.శ్రీలక్ష్మి ఎంపికయ్యారు. 14 సంవత్సరాల్లోపు విభాగంలో యు.లావణ్య బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్ 17 విభా గంలో పి.వాసవి, అండర్14 విభాగంలో యు.లావణ్య బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. **- న్యూస్‌టుడే, గుడ్లూరు**



వ్యాస రచన.. ప్రతిభకు నిచ్చెన

'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

కావలి, న్యూస్‌టుడే: పలు పాఠశాలల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు గురువారం నిర్వహించారు. అంత ర్జాల వినియోగంతో లాభనష్టాలు, విద్యార్థు లపై సామాజిక మాధ్యమాల ప్రభావంపై వ్యాసరచన పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణంలోని కళ



గోళమ్మపేట పురపాలకోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థి ఎం.దివ్య, తొమ్మిదో తరగతి విద్యార్థి ఎం.కౌశిక్ సాయి, ఎనిమిదో తరగతి విద్యార్థి షేక్ అల్తాఫ్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజే తలకు ప్రధానోపాధ్యాయిని ఎం.సుజాత బహుమతులు అందజేశారు.

అభ్యుదయ హైస్కూల్లో..



గుడ్లూరులోని అభ్యు దయ హైస్కూల్లో పోటీలు నిర్వ హించగా.. పి.ధాత్రి(పదో తరగతి), ఎస్‌కె ఫర్జానా (తొమ్మిదో తరగతి), పి.క్రాంతి(ఎని మిదో తరగతి) మొదటి స్థానాలు సాధించారు. పాఠ శాల నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు.

శ్రీ చైతన్య పాఠశాలలో



గుడ్లూరులోని శ్రీ చైతన్య పాఠశాలలో పోటీలు నిర్వహించగా.. సీహెచ్ అనుదీప్తి(పదోత రగతి), కె.వర్షిణి, పి. దేవి శ్రీరిషిత(ఎనిమిదో తర గతి, ద్వితీయ, తృతీయ) స్థానాలు సాధించారు. ప్రధానోపాధ్యాయులు కలగారెడ్డి, మాలతి, ఉపాధ్యాయులు నాగమణి, రాజేశ్వరి, శేషమ్మ, తావీద్‌లు బహుమతులు అందజేశారు.

గుడ్లూరు, న్యూస్‌టుడే

చట్టాలపై అవగాహన అవసరం



పోలీసు విధులు గురించి వివరిస్తున్న ఎస్సై వెంకటరావు

గుడ్లూరు: విద్యార్థి దశ నుంచే రాజ్యాంగం, చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలని ఎస్సై వెంకటరావు అన్నారు. గురు వారం అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు పోలీసు స్టేషను విధులు గురించి వివరించారు.

ధ్రువపత్రాలు తప్పనిసరి..

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వాహనచోదకులు ధ్రువ పత్రాలు అన్నింటిని సక్రమంగా ఉంచుకోవాలని గ్రామీణ ఎస్సై రమణయ్య సూచించారు. గురువారం మండలంలోని కొండముడ సుపాలెం సమీపంలో వాహనాలను తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య : కావలి పట్టణంలోని టిడ్కో సము దాయంలో విద్యుత్తు సరఫరా సరిగా ఉండటం లేదు. - **సుదర్శన సత్య**

సమాధానం : పరిశీలించి చర్యలు తీసు కుంటాం. - **చేజర్ల శ్రీనివాసులురెడ్డి, ఏఈ, ఏపీఎస్పీడీసీఎల్ - న్యూస్‌టుడే, కావలి**

? కొండముడుసుపాలెం రోడ్డులో ఎర్రవాగు చప్టాపై గుంతలు ఏర్పడ్డాయి. - **జి.నరసింగరావు**

✓ గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసు కుంటాం. - **అహ్మద్‌బాషా, ఆర్‌అండ్‌బి జేఈ, - న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

? నందిపాడు గ్రామం నుంచి కూడలికి వెళ్లే మార్గంలో మలుపు ఉండటంతో తరచూ ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయి - **అశోక్**

✓ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - **రవీంద్రనాథ్, ఏఈ, - న్యూస్‌టుడే, దుత్తలూరు,**

? లింగసముద్రంలోని 1వ వార్డులో పైపులు మర మ్మతులకు గురయ్యాయి. - **మాల్యాద్రి**

✓ పైపులకు మరమ్మతులు చేయిస్తాం. - **మాధవరావు, పంచాయతీ కార్యదర్శి, - న్యూస్‌టుడే, లింగసముద్రం**

కార్యకర్త కుటుంబానికి పరామర్శ

ఉలవపాడు, గుడ్లూరు : అనారోగ్యంతో మరణిం చిన బద్దిపూడి సర్పంచి కూనం అనిల్‌రెడ్డి కుటుం బాన్ని మాజీ మంత్రి గోవర్ధనరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మధుసూదనరావు పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన గుడ్లూరు జడ్పీటీసీ సభ్యుడు కె. బాపిరెడ్డి దశదినకర్మ గుండ్లపాలెంలో నిర్వహిం చగా.. వారు పాల్గొని నివాళులర్పించారు.

మద్యం స్వాధీనం

ఉలవపాడు : రాజుపాలెం సమీపంలో మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న చిన్నపట్టపుపా లెంకు చెందిన వ్యక్తిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అంకమ్మ తెలిపారు. 54 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.



విద్యార్థులతో అధ్యాపకులు, సంస్థ ప్రతినిధులు

ప్రాంగణ ఎంపికలో ప్రతిభ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ప్రాంగణ ఎంపికలో ఉద్యోగాలు సాధిం చినట్లు సాంకేతిక డైరెక్టర్ కె.విజయ్‌శ్రీ నివాస్ తెలిపారు. బుధవారం క్యూస్పై డర్స్ సంస్థ నిర్వహించిన ఎంపికల్లో 31 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఐబీఎం-ఆర్‌జే టెక్నాలజీస్ సంస్థ అయిదుగురిని ఎంపిక చేసింద న్నారు. విద్యార్థులను ప్రిన్సిపల్ రవికు మార్, డీన్ ఎం.లక్ష్మణరావు, హెచ్‌వో డీలు అభినందించారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక వ్రతాలు

వరికుంటపాడు, న్యూస్‌టుడే: స్థానిక సాయిబాబా మందిరంలో మహిళలు గురువారం సామూహిక సాయి సత్య వ్రతాలను నిర్వహిం చారు. భక్తులకు అన్నప్ర సాద వితరణ చేశారు.



ప్రత్యేక పూజల్లో భక్తులు

కలిగిరి: కలిగిరిలోని కొత్తూరులో నూతనంగా నిర్మించిన సీతాలక్ష్మణ హనుమత్ సమేత కోదండరామస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల సంద ర్భంగా గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.

యాజమాన్య పద్ధతులపై శిక్షణ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో సాగు చేసే మిరప, పొగాకు, వరి, మినుము, శనగ పంటల్లో రైతులు ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త జి. ప్రసాద్‌బాబు సూచించారు. స్థానిక సీటీఆర్‌ఐలో కందుకూరు డివిజన్ రైతు సేవా కేంద్రాల వీఏఏలకు గురువారం నిర్వహించిన శిక్షణలో ఆయన పలు సూచనలు చేశారు. డీఆర్‌సీ ఏడీఏ లక్ష్మీమాధవి, ఏడీఏ పి.అనసూయ, శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

రుణాల వసూళ్లపై దృష్టిసారించాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే: రుణాల వసూ ళ్లపై సీసీలు, వీవోఏలు, సంఘ బంధాల అధ్య క్షులు దృష్టిసారిం చాలని వెలుగు ఏపీఎం ఖాజారంతుల్లా పేర్కొన్నారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో గురువారం సిబ్బందితో సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ బంధాల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి మరొకరికి రుణ అవకాశం కల్పించాలన్నారు.



మాట్లాడుతున్న ఏపీఎం ఖాజారంతుల్లా

ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ వేడుకలు

కందుకూరు పట్టణం : టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య సహృద్భావ వాతావరణం నెలకొల్పాలని ఐక్యరాజ్యసమితి కృషిచేస్తుందని తెలిపారు. **జలదంకి :** లోకసత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం. మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐక్యరాజ్య సమితి దినోత్సవం నిర్వహించారు.

నకిలీ రసీదుల కుంభకోణం అటకెక్కించారు



ఇంటి పన్నులకు సంబంధించి కంప్యూటర్ రసీదులు ఇవ్వాల్సి ఉండగా చేతితో రాసిన రసీదులు ఇచ్చారు. మోసపోయామని గ్రహించిన నార్తుమోపూరు వాసులు కొందరు వాటిని తీసుకుని అల్లూరు నగరపంచాయతీ కార్యాలయానికి వచ్చారు. పరిశీలించి చర్యలు తీసుకోవాలని పంచాయతీ కమిషనర్ కోరారు.

న్యూస్‌టుడే, అల్లూరు

గత ప్రభుత్వం హయంలో అల్లూరు నగర పంచాయతీ నార్తుమోపూరులో ఇంటిపన్ను పేరుతో నకిలీ రసీదులిచ్చి ప్రజల నుంచి రూ.లక్షలు కాజేసిన సంఘటన మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. జులైలో ఈ కుంభకోణం వెలుగు చూడగా.. దీనిపై తూతూ మాత్రంగా విచారణా ధికారి నియమించారు. ఆపై జాప్యం చేస్తూ.. పూర్తిగా అటకెక్కించారు. ఇప్పటికైనా బాధ్యులపై చర్యలు తీసు కుని న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

స్థానిక నాయకుల అండతో..

కుంభకోణం బయటకు రావటంతో విచారణకు పంచా యతీ కమిషనర్ ఆదేశించారు. కుంభకోణంలో అన్నీ తానై వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శి వరప్రసా ద్‌పై విచారణ చేయాలని నిర్ణయించారు. కమిషనర్ కార్యాలయంలో పనిచేసే ఏఈ వినోద్‌ను నియమిం చారు. తన వెనుక అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకుడు ఉన్నాడనే ధీమాతో మూడు సార్లు నోటీ సులు జారీ చేసినా సదరు పంచాయతీ కార్యదర్శి స్పందించలేదు. అనంతరం నార్తుమోపూరుకు చెందిన ఓ నాయకుడి ప్రమేయంతో విచారణను నిలిపివేశారు. ప్రజల సొమ్మే కదా మీ సొమ్ము పోలేదు కదా అంటూ అధికారుల విచారణ ముందుకు సాగనీయలేదు.

రూ. లక్షల్లో స్వాహా

నకిలీ రసీదులిచ్చి సుమారు. రూ. పది లక్షల పైనే.. స్వాహా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సొమ్ము కొంత మంది భాగాలు పంచుకున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలోనూ ఇలాగే అల్లూరులో నకిలీ రసీదులతో రూ.లక్షల్లో నగదు స్వాహా జరిగింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజల సొమ్మును రాబట్టాలని నగర పౌరులు కోరుతున్నారు. ఈ విషయంపై విచారణ అధికారి వినోద్‌ను వివరణ కోరగా తాను బదిలీపై వేరే ప్రాంతానికి వెళ్లినట్లు చెప్పారు. విచారణ అర్ధాంతరంగా నిలిచిపోయినట్లు వివరించారు.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

కాలుష్యంతో అవస్థలు

ముత్తుకూరు, న్యూస్‌టుడే: పోర్టులో పని చేస్తున్న కార్మికులు, ప్రభావిత గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి కోరారు. పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముత్తుకూరు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... పోర్టులో 75 శాతం మంది స్థానికులకు ఉద్యోగాలిస్తామని, కనీసం 40 శాతం కూడా ఇవ్వలేదన్నారు. పోర్టు కారణంగా ముత్తుకూరు మండల ప్రజలు కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కంటైనర్ పోర్టు తరలిపోవటంతో 10వేల మంది ఉద్యోగాలు కోల్పోయారని వాపోయారు. సీఎస్సార్ నిధులు ఎక్కువగా ముత్తుకూరు మండలంలోనే ఖర్చు చేయాలన్నారు. కార్మికుల కోసం ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని, పైలట్ ప్రాజెక్టు కింద ముత్తుకూరు మండలంలోని గ్రామాల్లో కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు బాల గురువమ్ బాబు, సర్వేపల్లి ఇన్‌ఛార్జి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ముత్తుకూరు, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ముత్తుకూరులోని పోడి మంజిల్‌లో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కృష్ణపట్నం పోర్టు సీఐ రవినాయక్ ప్రారంభించారు. శిబిరంలో పోలీసులు, యువకులు కలిసి 73 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎస్సై విశ్వనాథరెడ్డితో పాటు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు : 80085 73987, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : సంగం ఉన్నత పాఠశాల ఎదురుగా పోల డిపో వద్ద వీధి దీపం రాత్రి వెలగకపోవడంతో అంధకారం నెలకొంది. **- శ్రీహరిరెడ్డి, స్థానికులు**

సమాధానం : మరమ్మతులు చేయించి వీధి దీపం వెలిగిస్తాం. **- జి.నరసయ్య, పంచాయతీ కార్యదర్శి**

? పొదలకూరులోని మస్తాన్‌రెడ్డి నగర్‌లో వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి వేళ్లలో వీధి కుక్కలతో ఇళ్లలోకి వెళ్లాలంటే కష్టంగా ఉంది. **- వెంకటేశ్వర్లు, స్థానికులు.**

✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. **- శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి**

మధ్యాహ్న భోజనం సరిగా లేదని ఆందోళన



పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు

అనంతసాగరం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని సోమశిల పాఠశాలలో మధ్యాహ్న భోజనం సక్రమంగా లేదని విద్యార్థులు గురువారం ఆందోళన చేశారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజనం బాగాలేదని పలుమార్లు నిర్వాహకులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ఆహారం బాగాలేదని నినాదాలు చేస్తూ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. విషయం తెలుసుకున్న ఎంఈవో-2 ప్రభాకర్ రెడ్డి పాఠశాలకు చేరుకొని విచారించారు. విద్యార్థులు మూకుమ్మడిగా తమ సమస్యలు వివరించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు నోటీసులివ్వాలని ప్రధానోపాధ్యాయులు పెంచలయ్యను ఆదేశించారు.

తెదేపా సభ్యత్వ నమోదు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పట్టణంలో తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి శైలజారెడ్డి ఆధ్వర్యంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం 15వ వార్డులో నిర్వహించారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు డొల్ల — వాహనాలు గుల్ల



వెంకటాచలం మండలంలోని కసుమూరు-వెంకటాచలం రోడ్డు నుంచి కందలపాడు మీదుగా నెల్లూరు-పొదలకూరు రోడ్డును కలిపేందుకు ఏడాది క్రితం నిధులు మంజూరయ్యాయి. పనులు దక్కించుకున్న గుత్తేదారు కంకర పాడిని రోడ్డుపై వేసి ఎన్నికల నియమావళి ఉందని నిలిపేశారు.ఆరు నెలలుగా రోడ్డుపనులు ఆగిపోయాయి. ఆ మార్గంలో వెళ్లే ప్రయాణికులు దుమ్ము, కంకరతో అవస్థలు పడుతున్నారు.



వెంకటాచలం మండలం పలుకూరువారిపాలెం నుంచి ఈదగాలికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. ఆద్యంతం గుంతలు పడటంతో వాహనదారులు నరకయాతన పడుతున్నారు. వర్షాకాలంలో ఈ వెళ్లాలంటే అవస్థలు తప్పడం లేదు. రోడ్డు మరమ్మతులు చేసి దశాబ్దాలు గడుస్తున్నా గత వైకాపా పాలనలో పట్టించుకోలేదు.

న్యూస్‌టుడే, వెంకటాచలం

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. అయిదేళ్ల వైకాపా పాలనలో ప్రజాప్రతినిధులు కనీసం మౌలిక వసతులు కల్పించిన దాఖలాలు లేవు. కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాలతో పాటు రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల్లోని ప్రధాన మార్గాలు గుంతలమయంగా ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

❖ సర్వేపల్లి నియోజకవర్గ కేంద్రమైన వెంకటాచలం మండలంలోని గ్రామీణ రహదారులు అడుగుకో గుంత ఏర్పడింది. కనుపూరు-చవటపాళెం రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. చాలా చోట్ల అడుగు మేర గుంతలు ఉండటంతో రాత్రి సమయాల్లో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షాకాలంలో ఆ మార్గంలో ప్రయాణించాలంటే భయపడుతున్నారు. ఆత్రంవారి కండ్రిగ, ఎగువమిట్ట-గుడ్లూరువారిపాళెం రోడ్డు, పుంజులూరుపాడు, పాలిచెర్లపాడు, కసుమూరు నుంచి కరిచెర్లపాడు రోడ్డు, జంగాలపల్లి-ఇడిమేపల్లి రోడ్లు దెబ్బతిన్నాయి. వీటికి మరమ్మతులు చేయాలని కోరినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. తిక్కవరప్పాడు నుంచి గొలగమూడికి నూతనంగా వేసిన రోడ్డు మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలి చాలా చోట్ల దెబ్బతింది.

అసంపూర్తిగా వదిలేయడంతో..

వెంకటాచలం, కనుపూరు, కసుమూరు తదితర గ్రామాల ప్రజలు కందలపాడు మీదుగా నెల్లూరు, పొదలకూరు, నరసింహకొండ తదితర ప్రాంతాలకు వెళుతుంటారు. రోడ్డు పనులకు సంబంధించి నిధులు మంజూరు కావడంతో అందరూ హర్షించారు. పనులు అసంపూర్తిగా ఉండటంతో ఇతర గ్రామాల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ప్రస్తుతం రోడ్డుపై వెళ్లాలంటే దుమ్ము, కంకర కారణంగా వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయని వాపోతున్నారు. పాత రోడ్డే బాగుందని, ప్రస్తుతం ఎటూ కాకుండా చేశారని వాహనదారులు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజల్లో అభివృద్ధి ఆశలు చిగురించాయి. అధికారులు స్పందించి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళతాం : కల్పన, ఎంపీడీవో

అసంపూర్తిగా ఉన్న రోడ్ల వివరాలు తీసుకొని పంచాయతీ రాజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి .. ఆయా రోడ్డు నిర్మాణాల పూర్తికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. మండలంలో అధ్వానంగా ఉన్న రోడ్ల మరమ్మతులు చేసేలా చూస్తాం.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

మర్రిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని డీసీపల్లిలో ఎరువులు, పురుగు మందుల దుకాణాలను గురువారం తూనికల కొలతలశాఖ ఏసీ ఈశ్వర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒక దుకాణంలో నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధరకు ఎరువులను విక్రయిస్తున్నట్లు గుర్తించి కేసునమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతులకు ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని అధిక ధరకే విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వరి విత్తనాల పంపిణీ

చేజర్ల, న్యూస్‌టుడే: రబీలో వరి చేసే రైతులకు రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని తెదేపా మండల కన్వీనరు రావిలక్ష్మినరసారెడ్డి గురువారం చేజర్లలో ప్రారంభించారు. రైతులు రాయితీ పథకాలను వినియోగించుకుని లబ్ధి పొందాలని ఆయన సూచించారు. వీఏఏ మమత, రైతులు పాల్గొన్నారు.

అధికారులతో జడ్పీ సీఈవో సమీక్ష



ఏర్పాట్లు పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో మోహన్‌రావు

అనంతసాగరం, న్యూస్‌టుడే: అనంతసాగరంలో 28వ తేదీ సోమవారం జరిగే ప్రత్యేక విజ్ఞప్తుల దినోత్సవ కార్యక్రమానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో తహసీల్దారు ప్రాంగణంలోని కార్యక్రమ ఏర్పాట్లను ఇన్‌ఛార్జి జడ్పీ సీఈవో మోహన్‌రావు గురువారం పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సభ వద్ద ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటుపై సలహాలు, సూచనలు చేశారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్, ఏవో మస్తాన్, తెదేపా నాయకులు కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, ఖాసీం బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు ప్రోత్సాహం

'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు గురువారం నిర్వహించారు. 'అంతర్జాల వినియోగం వల్ల కలిగే లాభనష్టాలు- విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం' అనే అంశంపై 8, 9, 10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఆత్మకూరులోని నలంద ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో జి.లాస్యశ్రీ (ప్రథమ), పి.ప్రత్యూష(ద్వితీయ), ఎం. వెంకట ఆశిష్(తృతీయ) స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇ. భాస్కర్‌రెడ్డి, డైరక్టర్ రత్నమ్మ, ప్రధానోపాధ్యాయులు బాషా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీమన్నారాయణ ఉన్నత పాఠశాలలో

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరులోని శ్రీమన్నారాయణ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో ఎస్. త్రివేణి (ప్రథమ), కె.మన్విత (ద్వితీయ), బి.రమ్యశ్రీ(తృతీయ) స్థానాల్లో నిలిచారు. కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయినులు వి.లక్ష్మి, వి.ఉష పాల్గొన్నారు.



వశిష్ట ఉన్నత పాఠశాలలో...

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు పట్టణ పరిధిలోని వశిష్ట ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో బి.శ్రీకావ్య (ప్రథమ), సీహెచ్ సుజన (ద్వితీయ), బి.హిమకర్ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ రాధికారెడ్డి, ఉపాధ్యాయుడు మదన్‌మోహన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



కాలువల్లో పూడిక తీయించాలని వినతి



చౌకచర్లలో మాట్లాడుతున్న ఆయకట్టు రైతులు

విడవలూరు, న్యూస్‌టుడే: కాలువలు, తూములు మరమ్మతులు చేసి సాగు నీరందించాలని చౌకచర్ల ఆయకట్టు రైతులు వేడుకుంటున్నారు. గురువారం చౌకచర్లలో వారు మాట్లాడుతూ.. చెరువు పరిధిలోని 2, 4 నంబర్ తూముల చెక్కలు విరిగిపోయి రెండేళ్లయినా అధికారులు మరమ్మతులు చేయలేదని వాపోయారు. చెరువుకు సంబంధించిన కాలువల్లో పూడిక తీయలేదని గుర్రపుడెక్క పేరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల్లో రబీకి సాగు నీరు విడుదల చేస్తామని అధికారులు చెబుతున్నారని, పూడిక తీయకుంటే నష్టపోతామని చెప్పారు. సాగునీటి సమస్యలను పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వివరించారు. సమయం తక్కువగా ఉందని, కాలువలిలా ఉంటే పంట వేయాలా వద్దా.. సందిగ్ధం నెలకొందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కాలువల్లో పూడిక తీయించి సకాలంలో సాగు నీరందించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు అశోక్‌రెడ్డి, రాగయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

మనుబోలు, పొదలకూరు, విడవలూరు, న్యూస్‌టుడే: వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన వివిధ ప్రమాదాల్లో పలువురికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. మనుబోలు మండలంలోని మడమనూరు జగనన్న లేఅవుట్ వద్ద గురువారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు.. తిరుపతి జిల్లా గూడూరు గాంధీనగర్‌కు చెందిన మంగళపూరు బుజ్జయ్య, కిశోర్ ద్విచక్రవాహనంపై మండలంలోని రాజవోలుపాడుకు బయల్దేరారు. రహదారికి మధ్యలో ఉన్న గుంతలో పడి ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో ఇద్దరు గాయపడ్డారు. ❖ పొదలకూరుకు చెందిన మరో ఇద్దరు ఇదే ప్రాంతంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి గాయపడ్డారు. క్షతగాత్రులను ప్రైవేట్ వాహనంలో గూడూరుకు తరలించారు. ❖ పొదలకూరు మండలం సూరాయపాళెం గ్రామ సమీపంలో ఇసుక టిప్పరు, ద్విచక్రవాహనంపై వెళుతున్న మాముడూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఉద్యోగినిని ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అప్రమత్తమై వెంటనే సంగం ఆసుపత్రికి తరలించారు.

❖ కారు అదుపు తప్పి ఒకరికి గాయాలైన ఘటన విడవలూరు మండల పరిధిలో జరిగింది. వావిళ్లకు చెందిన జానా పుష్యంత్ మరో యువకుడితో కలిసి పార్లపల్లికి కారులో వెళుతున్నారు. పటేల్ నగర్ గిరిజన కాలనీ దాటిన తరువాత ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఎయిర్ బ్యాగ్స్ తెరచుకోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. పుష్యంత్‌కు కంటికి గాయమవగా, మరొకరికి స్వల్ప గాయమైంది. స్థానికులు గమనించి కారును పక్కకులాగి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు.

కాకాణి ధనదాహానికి అధికారుల బలి



మనుబోలులో ఎస్సై రాకేశ్‌కు ఫిర్యాదు చేస్తున్న తెదేపా నాయకులు

పొదలకూరు, మనుబోలు, న్యూస్‌టుడే: మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధన దాహానికి ఇక్కడి అధికారులు బలవుతున్నారని తెదేపా నాయకులు ధ్వజమెత్తారు. గురువారం పొదలకూరు తెదేపా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు మస్తాన్‌బాబు మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దారు వీర వసంత రావు భూపంపిణీలో చేసిన అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో కలెక్టర్ సస్పెండ్ చేశారన్నారు. గతంలో పనిచేసిన తహసీల్దార్లు టి.స్వాతి, ప్రసాద్‌తో పాటు ఎస్సైలు కరీముల్లా, రహీంరెడ్డి బలయ్యారని తెలిపారు. నాయకులు కలిచేటి ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, జమీర్‌బాషా, మల్లికార్జున్‌నాయుడు, భాస్కర్ గౌడ్, హరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

❖ ఎవరైనా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జోలికొస్తే ఊరుకోబోమని తెదేపా మండలాధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. మనుబోలులో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కాకాణి సామాజిక మాధ్యమాల్లో సోమిరెడ్డిపై అసభ్యకర పోస్టులు పెడుతున్నారని ఎస్సై రాకేశ్‌కు ఫిర్యాదు చేశారు. నాయకులు నూనె లక్ష్మయ్య, రాయపాటి కిరణ్‌కుమార్, ఉడతా విజయ్‌కుమార్, శివుడు రాజాగౌడ్, చల్లగిరి ప్రసాద్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

కోటారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

ముత్తుకూరు, న్యూస్‌టుడే: మండలంలోని పిడతాపోలూరుకు చెందిన మాజీ సర్పంచి, తెదేపా నాయకులు, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు కాకుటూరు కోటారెడ్డి మృతి చెందారు. తెదేపా సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం కోటారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

జలాశయానికి 26,411 క్యూసెక్కుల వరద

అనంతసాగరం : సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 26,411 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. జలాశయంలో 322.195 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. 77.988కి 61.962 టీఎంసీలు నిల్వ ఉంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన ఉత్తర కాలువకు 300, దక్షిణ కాలువ ద్వారా కండలేరు వరద కాలువకు 10,000 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 280 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

ఇసుక తరలిస్తున్న వాహనాలు సీజ్

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లు, ట్రాక్టర్లను బుచ్చి పోలీసులు సీజ్‌చేశారు. సీఐ శ్రీనివాసులు రెడ్డి కథనం మేరకు..బుచ్చి నగర పంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను రవాణా చేస్తున్న అయిదు టిప్పర్లు, మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. నెల్లూరు గ్రామీణ మండలంలోని పొట్టేపాళెం, జొన్నవాడ నుంచి ఇసుకను రవాణా చేస్తున్నట్లు గుర్తించి సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

వివాహితపై కత్తితో దాడి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: వివాహితపై మొదటి భర్త హత్యాయత్నం చేసిన సంఘటన జొన్నవాడలో జరిగింది. సీఐ శ్రీనివాసులురెడ్డి కథనం మేరకు.. జొన్నవాడకు చెందిన యువతికి ఆరేళ్ల క్రితం వినోద్‌తో వివాహమైంది. అనంతరం వారిద్దరు విడిపోయారు. ఆమెకు ఏడాది క్రితం ప్రకాశం జిల్లా కూచిపూడి గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహమైంది. మూడు నెలల కిత్రం వారికి సంతానం కలగడంతో పుట్టింటికొచ్చింది. కక్ష పెంచుకున్న మొదటి భర్త ఇంట్లో ఎవరూ లేని సమయంలో కత్తితో ఆమెపై దాడికి పాల్పడగా తీవ్ర గాయాలయ్యాయి. గురువారం కేసు నమోదుచేసి విచారిస్తున్నట్లు ఎస్సై సంతోష్‌రెడ్డి తెలిపారు.

మద్యం స్వాధీనం

సంగం, న్యూస్‌టుడే: సంగం బస్టాండు కూడలి వద్ద అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న శివయ్య నుంచి పది మద్యం సీసాలను గురువారం సంగం ఎస్సై రాజేశ్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

భూ సమస్యల పరిష్కారంతోనే ఊరట

మనుబోలు, పొదలకూరు, న్యూస్‌టుడే: మనుబోలు మండలం వివిధ భూసమస్యలపై 130 వినతులొచ్చాయని తహసీల్దారు సుబ్బయ్య తెలిపారు. మండలంలోని బండేపల్లిలో గురువారం రీసర్వేపై గ్రామ సభ నిర్వహించారు. బండేపల్లి రెవెన్యూ పరిధిలోని జట్లకొండూరు, కుడితిపల్లి, బండేపల్లి గ్రామాలకు సంబంధించి రైతులు పాల్గొని అర్జీలు అందజేశారు. రీసర్వే డీటీ మంజుల, సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్వో రమేష్, వీఆర్ఏ ప్రతాప్, నాయకులు ఉడతా రవి, మురళి, మస్తానయ్య, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

❖ పొదలకూరు మండలంలో భూసమస్యలపై అధికంగా వస్తున్నాయని తహసీల్దారు శివకృష్ణయ్య తెలిపారు. గురువారం బత్తులపల్లి పాడులో గ్రామసభ నిర్వహించి రైతుల నుంచి వినతిపత్రాలు తీసుకున్నట్లు చెప్పారు. నేదురుపల్లిలో 70కి పైగా సమస్యలపై అర్జీలు స్వీకరించామన్నారు. నవంబరు 16 వరకు రెవెన్యూ గ్రామాల్లో సభలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు సురేఖ, వీఆర్వోలు పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో అధిక దిగుబడి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: విత్తనశుద్ధితో నారుమడులు ఆరోగ్యకరంగా ఉంటాయని ఆత్మకూరు ఏడీఏ దేవసేన పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మండలంలోని అప్పారావుపాళెం, బట్టేపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు.

అడ్డగోలు వినియోగం.. మోయలేని భారం

పంచాయతీల్లో రూ.కోట్లలో పేరుకుపోయిన విద్యుత్తు బకాయిలు

మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం), న్యూస్‌టుడే: పంచాయతీల్లో విద్యుత్తును అవసరానికి మించి వినియోగిస్తుండటంతో రూ.కోట్లలో బిల్లులు పేరుకుపోతున్నాయి. గ్రామాల్లో రాత్రి, పగలు అనే తేడాలేకుండా వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. పంచాయతీల్లో మోటార్లను విద్యుత్తు సరఫరా ఆగిపోయే వరకు ఆడిస్తున్నారు. ఫలితంగా విద్యుత్తు బకాయిలు కొండలా పెరుగుతున్నాయి. ఆర్థిక సంఘం నిధులన్నీ బకాయిల చెల్లింపులకే సరిపోతుండటంతో పంచాయతీల్లో అభివృద్ధి కుంటుపడుతోంది. విద్యుత్తు పొదుపుగా వినియోగించేందుకు అధికారులు కట్టడి చర్యలు తీసుకుంటే బకాయిలు తగ్గడంతోపాటు, విద్యుత్తు కొరత సమస్య ఉండదు.

పర్యవేక్షణ కరవు..

మర్రిపాడు మండలంలో 24 పంచాయతీలు, 56 గ్రామాలు ఉన్నాయి. అన్నీ పంచాయతీల్లో వీధి దీపాలకు ఆన్ ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయకపోవడంతో నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. ఏళ్లుగా సమస్య కొనసాగుతున్నా పట్టించుకునే అధికారులు కరవయ్యారు. దీని వల్ల విద్యుత్తు వృథాతోపాటు ఆయా గ్రామాల్లో దీపాలు సైతం త్వరగా పాడవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతోపాటు వీధి దీపాల నిర్వహణకు చేస్తున్న వ్యయం కూడా రెట్టింపు అవుతుంది.



మర్రిపాడులో పగలే వెలుగుతున్న వీధి దీపం

బిల్లులు అధికం..

వీధి దీపాలు, తాగునీటి పథకాల నిర్వహణకు సంబంధించి మర్రిపాడు మండలంలో మూడేళ్ల నుంచి రూ.3.56 కోట్ల విద్యుత్తు బకాయిలు పేరుకుపోవడానికి ఇదే నిదర్శనం. మర్రిపాడు మండలం కేంద్రంలోనే రూ.1.5 కోట్ల బకాయిలు చెల్లించాలి. పంచాయతీలకు వచ్చే ఆర్థిక సంఘం నిధులు సగం వీటికే చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. దాంతో గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేందుకు కూడా నిధులు కొరత ఏర్పడిందని సర్పంచులు వాపోతున్నారు. విద్యుత్తు బకాయిలు చెల్లించాలని ఎంపీడీవోకు నోటీసు కూడా అందజేశామని విద్యుత్తు శాఖ ఏఈ రామచంద్రయ్య తెలిపారు.

ఆదాకు చర్యలు తీసుకుంటాం

ఇటీవలే ఎంపీడీవో బాధ్యతలు చేపట్టాను. పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ఏ పంచాయతీల్లో ఎంత బిల్లులు విద్యుత్తు శాఖకు బకాయిలు ఉన్నాయో తెలుసుకుంటాను. విద్యుత్తు బిల్లులు పెరగకుండా చర్యలు చేపడతాం. **– నాగేశ్వర ప్రసాద్, ఎంపీడీవో**

అడుగుకో గుంత.. ప్రమాదాలతో చింత



కొడవలూరు మండలం మిక్కిలింపేటకు వెళ్లే ఆర్‌అండ్‌బి రోడ్డు అధ్వానంగా ఉంది. ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని వాహనదారులు వాపోతున్నారు. గుంతలు ఎక్కువగా ఉండటంతో రాత్రి సమయాల్లో వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు. పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. ఆర్అండ్‌బి ఏఈ నాగరాజు మాట్లాడుతూ రోడ్డుకు మరమ్మతులు చేయించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. **– న్యూస్‌టుడే, కొడవలూరు, వెంకటాచలం**

రహదారిని కమ్మేసిన కంపచెట్లు

ఏఎస్‌పేట మండలం అనుమసముద్రం నుంచి రాజవోలుకు వెళ్లే రహదారిని కంపచెట్లు కమ్ముకున్నాయి. రోడ్డుపైన వెళ్లే ప్రయాణికులు అవి తగలడంతో గాయపడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు, ఆటోల్లో వెళ్లే వారికి కంపచెట్లు తగిలి ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి భరత్ మాట్లాడుతూ తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, ఏఎస్‌పేట, చేజర్ల**



దుర్గంధమయం



మర్రిపాడు మండలంలోని కేతిగుంటలో మురుగు సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కుళాయి పైపులైన్లు పగిలి నీరు రోడ్డు మధ్యలో నిలిచిపోతోంది. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నీరు పేరుకుపోవడంతో దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.. పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి మాట్లాడుతూ.. పైపులైన్‌కు మరమ్మతులు చేసి సమస్య పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం)**

పాడి రైతుల జీవనోపాధికి కృషి

తోటపల్లిగూడూరు, మనుబోలు, న్యూస్‌టుడే: గ్రామీణ రైతులకు పశుసంపద ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు వారి జీవనోపాధిని పెంపొందించడంలో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, హీఫర్ ఇంటర్నేషనల్ కీలకపాత్ర పోషిస్తుందని కంపెనీ అధికారులు తెలిపారు. గురువారం మండలంలోని మండపం గ్రామంలో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, హీఫర్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా పశుసంవర్ధకశాఖ సహకారంతో పశువైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



రైతుకు మందులు పంపిణీ చేస్తున్న పశుసంవర్ధకశాఖ అధికారులు

పోలేరమ్మ జాతర వేడుకలు

సైదాపురం, న్యూస్‌టుడే : మండలకేంద్రమైన సైదాపురంలో జరుగుతున్న పోలేరమ్మ జాతర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ చావిడి వద్ద కొలువైన అమ్మవారికి వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటి నుంచి నైవేద్యాల్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో పట్టణంలో సందడి నెలకొంది.

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

జడ్పీలో కారుణ్య నియామకాలు



నియామక పత్రాలు అందిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ కార్యక్రమానికి విచ్చేసి పలువురికి ఉత్తర్వులు అందించారు. జూనియర్ సహాయకులు, ఆఫీసు సబార్డినేట్ పోస్టులు వారికి కేటాయించారు. జడ్పీ సీఈవో జె.మోహన్‌రావు, జడ్పీ ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్షుడు పెంచలయ్య, నాల్గో తరగతి ఉద్యోగ సంఘ నేత భీమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శబరిమల యాత్రికులకు ప్రత్యేక రైలు

నెల్లూరు(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: శబరిమల యాత్రికుల కోసం దక్షిణమధ్యరైల్వే 'భారత్ గౌరవ్' ప్రత్యేక రైలును ఏర్పాటు చేసినట్లు నెల్లూరు రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ శివయ్య తెలిపారు. రైలు నవంబర్ 16న సికింద్రాబాద్‌లో ఉదయం 8గంటలకు బయలుదేరి నల్లగొండ, పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, ఒంగోలు మీదుగా నెల్లూరుకు రాత్రి 9గంటలకు చేరుకుని తిరుపతి, కాట్పాడి మీదుగా 17వ తేది రాత్రి 7గంటలకు చెంగన్నూర్‌కు చేరుకుంటుంది. తిరిగి నవంబర్ 19న మధ్యాహ్నం 12గంటలకు ఎర్నాకులంలో బయలుదేరి కాట్పాడి, తిరుపతి మీదుగా 20వ తేదీ ఉదయం 10:40గంటలకు నెల్లూరు చేరుకుని, అదేరోజు రాత్రి 11:45గంటలకు సికింద్రాబాద్ వెళుతుందని తెలిపారు.

మద్యం దుకాణాలు తొలగించాలి

నెల్లూరు(కలెక్టరేట్): ఆత్మకూరు బస్టాండు మసీదు వద్ద, మూలాపేట అంకాలమ్మ సెంటర్లో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలను వెంటనే తొలగించాలని మాజీ డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్‌అహ్మద్ కోరారు. గురువారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ కరిముల్లా, వైకాపా నాయకులు హంజాహుస్సేనీ, అబ్దుల్ మస్తాన్, మీరామొహిద్దీన్, రఫూక్ పాల్గొన్నారు.

కళాశాల సందర్శన

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులు, నగరపాలక సంస్థకు మంచి పేరు తీసుకురావాలని మేయర్ పొట్లూరి స్రవంతి తెలిపారు. నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న వీఆర్ మున్సిపల్ జూనియర్ కళాశాలను గురువారం సందర్శించారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడి కళాశాలలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

25 నుంచి పశుగణన

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో ఈనెల 25 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28వ తేదీ వరకు పశుగణన జరుగుతుందని కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో పశుసంవర్ధక శాఖ రూపొందించిన గోడప్రతులను ఆవిష్కరించారు. పశుసంవర్ధకశాఖ జేడీ కె.రమేష్ నాయక్ మాట్లాడుతూ సమగ్ర సమాచారం అందించాలని కోరారు. అధికారులు టి.సోమయ్య, ఎం.నాగమణి, రామచంద్రారెడ్డి, మంజునాథ్‌సింగ్ పాల్గొన్నారు.

ఎందుకు నిర్మించారో..?

వినియోగంలో లేని స్వచ్ఛ మరుగుదొడ్లు



తడికలబజారు సెంటరులో నిరుపయోగంగా

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

నగరాలు, పట్టణాల స్వచ్ఛత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలు నిర్వహించి ర్యాంకులు ప్రకటిస్తున్నా.. బహిరంగ మల, మూత్ర విసర్జనను నిర్మూలించేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, పాలకులకు ఉదాసీనత కారణంగా ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదు.

నిర్వహణే సమస్య

నెల్లూరు నగర జనాభా 9 లక్షలకు చేరుకుంది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుండటంతో పలు జిల్లాలు, రాష్ట్రాల నుంచి వలసలు వచ్చి వేలాది మంది స్థిరపడ్డారు. వాణిజ్య కేంద్రం కావడంతో నిత్యం పలు మండలాలు, గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలకు జిల్లా కేంద్రానికి వస్తుంటారు. అలాంటి వారి కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. వాటి నిర్వహణను గాలి కొదిలేశారు.

రూ.5.56 కోట్లతో..

నగరంలో రూ.5.56 కోట్లతో రెండేళ్ల క్రితం 57 ప్రాంతాల్లో స్వచ్ఛ మరుగుదొడ్లు నిర్మించారు. పొదలకూరు రోడ్డు, బట్వాడిపాళెం సెంటరు, ఇరుగాళమ్మ సంఘం, కొండాయపాళెం గేటు, పాత జడ్పీ కార్యాలయం, పొగతోట తదితర ప్రాంతాల్లో వీటిని నిర్మించారు. వీటిలో కొన్ని సగం పనులు చేసి ఆపేశారు. మిగిలిన వాటి నిర్వహణ విస్మరించారు. కొన్ని మరుగుదొడ్లలోని ట్యాపులు, పైపులు దొంగలు ఎత్తుకెళ్లారు. ఎక్కడికక్కడ తాళాలు వేయడంతో బహిరంగ మల, మూత్ర విసర్జన మొదలైపోయింది. నెలలు తరబడి మూతబడిన కొండాయపాళెం గేటు స్వచ్ఛ మరుగుదొడ్డి జులైలో వినియోగంలోకి తెచ్చారు. రెండు రోజులుగా తాళం వేసి ఉంచారు. ఇరుగాళమ్మ సంఘంలో మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉంది. పొగతోటలోని మరుగుదొడ్డే ఉపయోగంలో ఉంది. అధికారులు స్పందించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

● మరుగుదొడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని నగరపాలకసంస్థ అధికారులు తెలిపారు.



కొండాయపాళెం గేటు వద్ద మూతబడిన స్వచ్ఛ మరుగుదొడ్డి

ఖాళీ స్థలాల్లో పార్కుల అభివృద్ధి



ఫ్లైఓవర్ ప్రాంతం పరిశీలిస్తున్న కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నగరపాలకసంస్థకు చెందిన ఖాళీ స్థలాల్లో పార్కులను అభివృద్ధి పరచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. గురువారం పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా 27వ డివిజన్ రిలక్స్ ఎన్‌క్లేవ్‌లోని పార్కును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పార్కు సమీపంలో ఉన్న నగరపాలకసంస్థ ఖాళీ స్థలాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గాంధీనగర్ ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సూపర్‌వైజర్, ఇన్‌స్పెక్టర్, కార్యదర్శులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ముత్తుకూరు రోడ్డు కూడలి ఫ్లైఓవర్ కింద పరిశుభ్రతను పెంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఎస్‌ఈ రామ్మోహన్ రావు, పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

తిరుపతి(కలెక్టరేట్), న్యూస్‌టుడే: పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని రాష్ట్ర పరిశ్రమల ఉన్నతస్థాయి భద్రతా కమిటీ ఛైర్‌పర్సన్ వసుధా మిశ్ర అన్నారు. గురువారం తిరుపతి కలెక్టరేట్‌లో తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లా కలెక్టర్లతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, అటవీ శాఖ కార్యదర్శి ఎంఎంనాయక్, కలెక్టర్లు డా.వెంకటేశ్వర్, సుమిత్‌కుమార్, ఆనంద్, జేసీ శుభం భన్సల్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తీరిన సమస్యలు

నియంత్రిక దిమ్మె ఏర్పాటుకు చర్యలు

నెల్లూరు (దర్గామిట్ట): నెల్లూరు నగరం, గ్రామీణ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వాటిపై 'ఈనాడు'లో కథనాలు ప్రచురితం కాగా.. అధికారులు స్పందించి పరిష్కరించారు.



నెల్లూరు గ్రామీణ పరిధిలో ఫత్తేఖాన్‌పేట మెయిన్ రోడ్డులో విద్యుత్ నియంత్రిక దిమ్మె పూర్తిగా కూలిపోయే స్థితికి చేరుకుంది. సమస్యపై కథనం రావడంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. నియంత్రికను పూర్తిగా కిందకు దింపి కొత్తది ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.



మ్యాన్‌హోల్‌కు మూత

నెల్లూరు గ్రామీణ నియోజకవర్గంలోని బొల్లినేని హాస్పిటల్ సమీపాన కార్పొరేషన్ కార్యాలయం ఎదురు వీధిలో మ్యాన్‌హోల్‌పై మూతల తొలగింపుపై కథనం ప్రచురితమైంది. కార్పొరేషన్ అధికారులు స్పందించి మూతలు వేశారు.



స్పందనకు వందనం

రహదారికి మరమ్మతులు

ఇటీవల కురిసిన వర్షాలకు నగరంలోని పలు రోడ్లు దెబ్బతిన్నాయి. వేదాయపాళెంలో రోడ్లకు గుంతలు పడ్డాయి. సమస్యపై వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. ర.భశాఖ అధికారులు స్పందించిగుంతలకు మరమ్మతులు చేపట్టారు.

పరస్పర ఫిర్యాదులు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: న్యాయస్థానం జారీ చేసిన వారెంట్‌ను అమలు చేసేందుకు వెళ్లిన తనపై కొంతమంది దౌర్జన్యం చేసి సెల్‌ఫోన్‌ను ధ్వంసం చేశారని రాజమహేంద్రవరానికి చెందిన న్యాయవాది సంధ్యారాణి గురువారం నెల్లూరుగ్రామీణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమకు సంబంధం లేని విషయంలో గుర్తుతెలియని వ్యక్తులు తమ ఇంట్లోకి ప్రవేశించి.. సుల్తానా అనే మహిళను ఎక్కడ దాచిపెట్టారంటూ తమపై దౌర్జన్యం చేశారని, మెడలోని బంగారు దండను లాక్కొని వెళ్లారని ప్రభావతి అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరస్పర ఫిర్యాదులను స్వీకరించి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు నెల్లూరుగ్రామీణ ఇన్‌స్పెక్టర్ వేణు తెలిపారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు..

నెల్లూరు (నేర విభాగం): అక్రమ కేసులకు భయపడేది లేదని వైకాపా నెల్లూరుగ్రామీణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆనం విజయకుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం దర్గామిట్ట పోలీసు స్టేషన్ బయట విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 10న కరెంటాఫీసు సెంటరు భవన నిర్మాణ కార్మికులకు సంఘీభావం తెలిపామని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించలేదన్నారు.

దోమల స్వైర విహారం

బీవీనగర్ వనంతోపు కూడలి.. రవీంద్రనగర్‌లోని చిత్రాలివి. ఇక్కడ ఇళ్ల మధ్య ఉన్న పంట కాలువ పూడిపోయి.. మురుగుతో నిండి దోమలకు ఆవాసంగా మారింది. వాటి ధాటికి పగలు కూడా అల్లాడిపోతున్నామని, దుర్వాసన భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కాలువను శుభ్రం చేయించడంతో పాటు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (బీవీ నగర్)



అకటా.. అవస్థలే అచట!



పొదలకూరు రోడ్డులో.. పోలీసు మైదానం సమీపంలో గతంలో రహదారులు భవనాలశాఖ నాణ్యత పరీక్షల పేరుతో కొంతభాగం రోడ్డు తవ్వారు. తర్వాత దాన్ని అలాగే వదిలేశారు. కనీసం ప్యాచ్ పనులు సైతం చేయలేదు. దాంతో వాహనదారులు అవస్థలు పడాల్సి వస్తోంది. దీనిపై రహదారులు భవనాల శాఖ నెల్లూరు డివిజన్ అధికారులు స్పందిస్తూ.. పరిశీలించి.. మరమ్మతులు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

మద్యం దుకాణదారుల నుంచి డబ్బు వసూలు

నెల్లూరు(నగరపాలకసంస్థ): సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి లిక్కర్ వ్యాపారానికి సంబంధించి షరతులతో కూడిన వసూళ్ల విధానాన్ని ప్రవేశపెట్టారని మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. గురువారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సోమిరెడ్డి ప్రకటించిన రేట్లు తమకు గిట్టుబాటు కావు మహాప్రభో అంటూ మద్యం వ్యాపారులు చేతులెత్తేశారన్నారు. సోమిరెడ్డి ఒక్కొక్క షాపునకు రూ.10 లక్షలు డిమాండ్ చేస్తే.. కొడుకు రివర్స్ టెండరింగ్ విధానం ద్వారా కాస్త తగ్గించి రూ.5లక్షలు ధర నిర్ణయించాడన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
నెల్లూరు, గ్రామీణం
80085 50332
80085 74001

సమస్య: సంతపేట నాలుగు కాళ్ల మండపం వద్ద రోడ్డుపై పశువులు గుంపులుగా చేరుతున్నాయి. రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. –నరేంద్ర

సమాధానం: పశువులను గోశాలకు తరలిస్తాం. –డాక్టర్ మదన్‌మోహన్, వైద్యాధికారి

? అరవిందనగర్ మినీబైపాస్ టెంపుల్ వీధిలో కాలువలు పూడికతో నిండిపోయాయి. వీధులు అపరిశుభ్రంగా ఉన్నాయి.– **మంజుల**

✓ కాలువలో పూడిక తీయించడంతో పాటు వీధిని శుభ్రం చేయిస్తాం.
– **డాక్టర్ చైతన్య, ఆరోగ్యాధికారి**

? స్టోన్‌హౌస్‌పేట ప్రకాష్‌నగర్ పాత కిష్టప్ప హోటల్ పక్కనే వినాయక దేవాలయం వెనుక వీధిలో కాలువలో పూడిక తీసి.. అక్కడే వదిలేశారు. – **అర్జున్‌శెట్టి**

✓ కాలువ నుంచి తీసిన వ్యర్థాలను తొలగిస్తాం. – **డాక్టర్ చైతన్య, ఆరోగ్యాధికారి**

? ఏసీ నగర్ కిన్నెర అపార్ట్‌మెంట్ వీధిలో కొద్ది రోజులుగా చెత్త తీసుకువెళ్లే వాహనాలు రావడం లేదు. – **లక్ష్మీ**

✓ కార్మికులను పంపి చెత్త తొలగిస్తాం.
– **డాక్టర్ చైతన్య, ఆరోగ్యాధికారి**

– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

తెరపై ఈనాడు

ఎం–1 సినిమాస్– స్క్రీన్1.. వెనమ్, స్క్రీన్-2.. దేవర, స్క్రీన్3.. పొటెల్, స్పైస్‌సినిమాస్(ఎంజీబీ మాల్)– స్క్రీన్1..వెనమ్ 3డి, స్క్రీన్2..విశ్వం, వెట్టయ్యన్, స్క్రీన్3..లగ్గం, పొటెల్, జనక ఐతే గనక, స్క్రీన్4..దేవర, స్క్రీన్5..మిస్టర్ పర్ఫెక్ట్, సలార్, **రెయిన్‌సినిమాస్**-స్క్రీన్1..వెనమ్, స్క్రీన్2..దేవర, వెట్టయ్యన్, స్క్రీన్3..పొటెల్, విశ్వం, స్క్రీన్4.. విశ్వం, లగ్గం, నరుడి బ్రతుకు నటన, **సిరిమల్టీఫ్లెక్స్**..స్క్రీన్1..దేవర, విశ్వం, స్క్రీన్2.. వెనమ్, స్క్రీన్3..పొటెల్, స్క్రీన్4.. వెటయ్యన్

పెనుబర్తి గ్రామంలో రెవెన్యూ సదస్సు

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం పెనుబర్తి రెవెన్యూ సదస్సు గురువారం జరిగింది. కార్యక్రమంలో తహసీల్దార్ లాజరస్, తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రవీంద్రరెడ్డి, తెదేపా నాయకులు భాస్కర్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, ఏలూరు శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో క్రమశిక్షణ



యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, ఉపాధ్యాయులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్ననాటి నుంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని దీనికి ఎన్‌సీసీ ఉపయోగ పడుతుందని పదో ఆంధ్ర నావెల్ యూనిట్ కమాండింగ్ అధికారి గణేశ్ గోదంగవే పేర్కొన్నారు. నగరంలోని దర్గామిట్ట జడ్పీ బాలుర పాఠశాలలో గురువారం పదో ఆంధ్ర ఎన్‌సీసీ నావెల్ యూనిట్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది 50 మంది విద్యార్థులతో యూనిట్‌ను ప్రారంభించామని ఇందులో బాలురు 35 మంది, బాలికలు 15 మందికి అవకాశం కలిగిందని తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో వంద మందికి అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. పాఠశాల ఎన్‌సీసీ యూనిట్ కేర్‌టేకర్‌గా ఉపాధ్యాయుడు ఎం.ధనుంజయను నియమించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ప్రసన్న లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఎన్‌సీసీ సూపరింటెండెంట్ సాగర్, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రోత్సాహం.. చిన్నారుల ఉత్సాహం

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని నాలుగు పాఠశాలల్లో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'ఇంటర్నెట్ వినియోగం వల్ల లాభనష్టాలు, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై 8,9,10 తరగతుల విద్యార్థులకు పాఠశాలల స్థాయిలో పోటీలు జరిగాయి. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. సరస్వతీనగర్‌లోని డాక్టర్ కిషోర్స్ రోషిని రత్నం స్కూల్లో జరిగిన పోటీల్లో మొదటి స్థానంలో జి.రిచితాసేన్, ద్వితీయ స్థానంలో ఎం.గగనశ్రీ, తృతీయ స్థానంలో ఎ.మనీషా నిలిచారు. ప్రిన్సిపల్ మణిమాల, కోఆర్డినేటర్ సమీర, టీచర్ జ్యోతి పాల్గొన్నారు.





శిల్పా స్కూల్‌లో..

దర్గామిట్టలోని శిల్పా ఇంగ్లీషు మీడియం స్కూలులో జరిగిన పోటీల్లో టి.మౌర్తికా రెడ్డి, ఎస్కే నవీద్ అలి, పాల్ థామస్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల కరస్పాండెంట్ వై.మల్లికార్జున రెడ్డి, బి.మధులత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభా స్కూల్లో..



నగరంలో మహాత్మాగాంధీ నగర్‌లోని ప్రతిభా ఇంగ్లీషు మీడియం స్కూల్లో జరిగిన పోటీల్లో విజేతలుగా మొదటి స్థానంలో కె.ప్రవల్లిక, ద్వితీయ స్థానంలో వై.లాస్యలహరి, తృతీయస్థానంలో సీహెచ్ తనుశ్రీ నిలిచారు. ప్రధానోపాధ్యాయురాలు ఎస్కే సుమయ తబసుమ్, ఉపాధ్యాయులు ఫయాజ్, లతా, రాజ్యలక్ష్మి, సుమన, నాగార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆంగ్లోఫిల్ స్కూలో..

దర్గామిట్టలోని ఆంగ్లోఫిల్ ఇంగ్లీషు మీడియం స్కూలో జరిగిన పోటీల్లో ఎన్.తులసి, జీసీపీ మెటిల్‌డా, ఎస్కే హుజైపాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలవగా... పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జునరెడ్డి, ఇన్‌ఛార్జి నాగేంద్రరెడ్డి ఉపాధ్యాయులు బహుమతులు అందించారు.

మాలకొండయ్యకు నివాళి

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా కమ్మ సంక్షేమ సమితి మాజీ కార్యదర్శి, గౌరవ సలహాదారు అంబటి మాలకొండయ్య సంతాప సభ గురువారం జిల్లా కమ్మ జన సంక్షేమ సమితి కల్యాణ మండపంలో జరిగింది. కార్యక్రమానికి సమితి అధ్యక్షులు రుద్రపాటి వెంకటేశ్వర్లు నాయుడు, కార్యదర్శి పులిపాటి నాయుడు, ట్రెజరర్ బలరామయ్య నాయుడు, కార్యవర్గ సభ్యులు, కమ్మ జన సంక్షేమ సభ్యులు పాల్గొని నివాళులర్పించారు.



నివాళి అర్పిస్తున్న కమ్మ జన సంక్షేమ సమితి నాయకులు

ఉచితంగా రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): మెడికవర్ హాస్పిటల్‌లో ప్రతి మంగళవారం రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తామని మెడికవర్ క్యాన్సర్ వైద్య నిపుణులు, ఆసుపత్రి సెంట్రల్ హెడ్ డాక్టర్ బిందురెడ్డి తెలిపారు. నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో అంకాలజిస్ట్ డాక్టర్ అవినాష్, రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ పీజీఎస్ఆర్ ప్రియ, డాక్టర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై విచారణ జరిపించాలి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన నాడు-నేడు పనులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నెల్లూరు పార్లమెంట్ తెదేపా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి డిమాండ్ చేశారు.

విద్యార్థులకు అభినందన



అభినందిస్తున్న రమాదేవి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): తిరుపతి జిల్లా గూడూరులోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు లభించింది. నేషనల్ స్పేస్ సొసైటీ నిర్వహించే అంతర్జాతీయ రోడ్ మ్యాప్ స్పేస్ ఆర్ట్ పోటీల్లో నారాయణ సంస్థలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరిలో గూడూరు నారాయణ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన గేయామృత పోలూరు, మునిసాయికిరణ్ వేలూరు, కావ్యలున్నారు. నగరంలోని మంత్రి నారాయణ క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను మంత్రి నారాయణ సతీమణి రమాదేవి అభినందించారు.

వరి విత్తనాలు అందించండి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: రైతులకు అవసరమయ్యే అన్ని రకాల వరి విత్తనాలను అందించాలని తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి ఆలూరు వెంకటేశ్వర్లు చౌదరి విజ్ఞప్తి చేశారు. నగరంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి సత్యవాణిని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

నెల్లూరు(జడ్పీ),న్యూస్‌టుడే: నెల్లూరు గ్రామీణంలోని చిన్నచెరుకూరు జడ్పీ పాఠశాలను గురువారం జడ్పీ ఛైర్‌పర్సన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మౌలిక వసతులను పరిశీలించడంతో పాటు తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు.